రాతలు బాగుంటే
నీతులు ఎన్నైనా చెప్పవచ్చు
గెలిచిన వాడు సోది చెప్పినా
చప్పట్లు కొడతారు
ఓడిన వాడు మంచి చెప్పినా
సోది అంటారు


నిజాలు నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 89 బుధవారం, డిసెంబర్ 24, 2025 , పేజీలు - 12 వెల : 2/-


## తెలంగాణకు స్పష్టమైన
# విజన్ తెలంగాణ రైజింగ్

● అన్ని శాఖలకు సంబంధించి పాలసీ ● క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు ● ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి ● అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి ● అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



**హైదరాబాద్,డిసెంబర్ 23 :** ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్నిక్యూర్,ప్యూర్,రేర్‌గా విభజి ంచి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మిగతా2లో...



## అక్రమ వలసదారులకు
# ట్రంప్ గాలం

**స్వచ్ఛందంగా అమెరికా వీడే వారికి 3వేల డాలర్ల తోఫా**

**విమాన ప్రయాణం కూడా ఉచితమే**

**వాషింగ్టన్,డిసెంబర్ 23 :** అక్రమ వలస దారులను దేశం నుంచి పంపించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వారికి గతంలో ప్రకటించిన ఓ ఆఫర్‌ను భారీగా పెంచింది. అమెరికా మిగతా2లో...

## ట్రిపుల్ ఆర్ రైతులతో
# రౌండ్ టేబుల్

**- 4న సమావేశం ఏర్పాటు: కవిత**



**యాదాద్రి,డిసెంబర్ 23 :** జనవరి 4న ఎనమిది జిల్లాల్లోని ట్రిపుల్ ఆర్ రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షు రాలు కవిత పేర్కొన్నారు. ట్రిపుల్ ఆర్ మిగతా2లో...

## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్
# తిరుమంజనం

● వైకుంఠ ఏకాదశికి పకడ్బందీగా ఏర్పాట్లు ● దర్శనాల్లో సామాన్య భక్తులకే పెద్ద పీట ● తొలి మూడు రోజులు టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం ● చివరి ఏడు రోజుల్లో సర్వ దర్శనం ● టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్


2లో

## కెసిఆర్ ధోరణి
# మార్చుకో...

■ తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు ■ అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు ■ ఘాటుగా స్పందించిన డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం,డిసెంబర్ 23 :** తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. మిగతా2లో...

## 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా
# యూరియా యాప్

- యాప్ పనితీరు పట్ల రైతులు సంతృప్తి
- రెండురోజుల్లో యాప్ ద్వారా 60,510 బస్తాలు కొనుగోలు
- త్వరలో అన్ని జిల్లాలలో అమలుకు సన్నాహాలు



**హైదరాబాద్,డిసెంబర్ 23 :** వ్యవసాయశాఖ ద్వారా ప్రవేశపెట్టిన యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా గత రెండ్రోజుల నుండి పరిశీలించడం జరిగిందని, 5 జిల్లాలలో దాదాపు లక్ష మందికి పైగా డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందని మంత్రి తుమ్మలనాగేశ్వర రావు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 897, జనగామ జిల్లాలో 5150, మహబూబ్ నగర్ 3741, నల్లగొండ 3618 మరియు పెద్దపల్లి జిల్లాలోని 6289 మొత్తం 19695 మంది రైతులు ఈ యాప్ ద్వారా యూరియాను తమ సమీప డీలర్ దగ్గర 60,510 యూరియా బస్తాలు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. మిగతా2లో...



## న్యూ ఇయర్ వేడుకలపై
# ఆంక్షలు

**మద్యం తాగా డ్రైవింగ్ చేస్తే పదివేల జరిమానా**

**అధికారులతో సమీక్షించిన కమిషనర్ సజ్జన్నార్**

**హైదరాబాద్,డిసెంబర్ 23 :** నూతన సంవ త్సరం సందర్భంగా భాగ్యనగరంలో పలు ఆంక్షలు విధిస్తున్న ట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హద్దు మీరితే మిగతా2లో...

## దమ్ముంటే సహకార ఎన్నికలు
# నిర్వహించండి

**నామినేటెడ్ పద్దతిలో భర్తీకి సర్కార్ యత్నం**

**ఓటు వేసే సమయమొస్తే రైతులు కర్రుకాల్చి వాతలకు సిద్ధం**

**నల్లగొండలో సర్పంచ్‌లతో సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**



**నల్లగొండ,డిసెంబర్ 23 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన '420' హామీలను అమలు చేయలేక, ప్రజలకు ముఖం చూపించలేక సహకార ఎన్నికల నిర్వహణ నుంచి తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తా రు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కారు నామినేటెడ్ పద్ధతిలో 'సహకార' పదవులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఓటేసే అవకాశం ఇస్తే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయయని అన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను కూడా ప్రభుత్వం భయంతోనే వాయిదా వేస్తోందని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్న ట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా భయపడేది లేదని, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగవద్దని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మంత్రులకు సాగునీటిపై కనీస అవగాహన లేదని, మిగతా2లో...



## సర్పంచ్‌లకు సిఎం రేవంత్
# శుభాకాంక్షలు

**- పంచాయితీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష**

**హైదరాబాద్,డిసెంబర్ 23 :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటింది. ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు.. మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మిగతా2లో...

## గ్రామాలకు ఇక పల్లెవెలుగు
# ఎలక్ట్రిక్ బస్సులు

**ఆర్టీసి అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం**



**అమరావతి,డిసెంబర్ 23 :** గ్రామాలకు వెళ్లే పల్లెవెలుగు బస్సులు కూడా ఎసితో కూడా ఇవి బస్సులను సిద్ధం చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశపెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'ప్లలెవెలుగు'కు మిగతా2లో...

## రవాణాశాఖ డిప్యూటి కమిషనర్ కిషన్ నాయక్ అరెస్ట్

**- రూ.12కోట్లకు పైగా విలువైన ఆస్తుల గుర్తింపు**



**హైదరాబాద్,డిసెంబర్ 23 :** రవాణాశాఖ మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్ కిషన్ నాయక్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఉదయం 5గంటల నుంచి సోదాలు నిర్వహించిన అధికారులు రూ. 12కోట్లకు పైగా విలువైన ఆస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలు, మిగతా2లో...

# కెసిఆర్ ధోరణి మార్చుకో...

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్ తన ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి, విమర్శలకే పరిమితం కావడం ప్రతిపక్షాలకు తగదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు

# ట్రిపుల్ ఆర్ రైతులతో రౌండ్ టేబుల్

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. బీబీ నగర్ లోని ఎయిమ్స్ ను ఆమె సందర్శించారు. అనతంరం కవిత మాట్లా డుతూ.. రైతులను జైలును పంపించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఆ ప్రభుత్వంలో నేను ఉన్నాను. నాకు తెలియదు కావున నేను రాయగిరి రైతులను క్షమాపణలు కోరుతున్నాను. రాయగిరి రైతులు ఇప్పటికే చాలాసార్లు భూములు ఇచ్చి ఉన్నారు. కావున అలైన్మెం ట్ మార్చాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతా.. కేంద్రమంత్రి గడ్కరీని కలుద్దాం అని అన్నారు. పెద్దల భూములు కాపాడేందుకు చిన్న సన్నకారు రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. మరోవైపు ఎయిమ్స్ లో ఎమర్జెన్సీ మెడిసిన్ దొరకే పరిస్థితి లేదన్నారు. అన్నారు. భవన నిర్మాణంలో కాంట్రాక్టర్ల అలసత్వం వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఎంపీలు, ఎమ్మెల్యేలు దృష్టి సారించి ఎయిమ్స్ కాంట్రాక్టర్లు ఒత్తిడి తెచ్చిన నిర్మాణా లు పూర్తి చేయాలన్నారు.

# మాజీ ప్రధాని పివికి సిఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్,డిసెంబర్ 23** :భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆర్థిక సంస్కరణల దార్శనికుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు అని సిఎం అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపిన అపూర్వ మేధావి, బహుభాషా పండితుడిగా, పరిపాలనలో ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. తెలంగాణ బిడ్డగా దేశ ప్రధానిగా ఎదిగి, ప్రపంచ పటంలో భారతదేశా నికి గౌరవం పెంచిన మహనీయుడని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.

# శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల,డిసెంబర్ 23** : తిరుమల శ్రీవారి ఆలయంలో 30 తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను పవిత్రమైన పరిమళ జలాన్ని ప్రోక్షణ చేసి, నీటితో శుభ్రం చేశారు. ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టీటీడీ చేసిన ఏర్పాట్ల గురించి ఈవో మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల కోసం పగడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలలుగా అధికార యంత్రాంగం తనిఖీలు నిర్వహించి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, అన్న ప్రసాదాలు, వసతి, క్యూ లైన్ల నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశం నిర్వహించి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠ ద్వాదశి, జనవరి 1వ తేదీలకు సామాన్య భక్తులకు ఈ-డిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు కేటాయించామన్నారు. భక్తులందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఐదు రోజుల పాటు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించామన్నారు. దాదాపు 24 లక్షల మంది భక్తులు ఈ-డిప్ కు రిజిస్ట్రేన్ చేసుకోగా మొదటి మూడు రోజులకు 1.89 లక్షల భక్తులను ఈ-డిన్ ద్వారా ఎంపిక చేసి టోకెన్లు కేటాయించామని తెలిపారు. ఈ మూడు రోజులకు టోకెన్లు పొందిన భక్తులకు నిర్దేశిత తేది, సమయాన్ని కేటాయించడం జరిగిందని, ఆ సమయం ప్రకారమే భక్తులు దర్శనానికి వస్తే ఎలాంటి ఇబ్బంది కలగకుండా రెండు గంటల్లోనే దర్శనభాగ్యం కలుగుతుందని అన్నారు.ఈ-డిప్ ద్వారా టోకెన్ పొందలేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వ దర్శనం క్యూ లైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మొదటి మూడు రోజులు మాత్రమే ఈ-డిప్ విధానంలో టోకెన్లు కేటాయించామని, చివరి ఏడు రోజులు భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సర్వ దర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా జనవరి 2 నుండి 8వ తేది వరకు రోజుకు 15 వేల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను, 1500 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్ లైన్ లో విడుదల చేశామని చెప్పారు. తిరుపతి, తిరుమల స్థానికులకు స్థానికుల కోటా కింద జనవరి 6,7,8 తేదీల్లో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలియజేశారు.

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, న్యూ ఇయర్ బందోబస్తుపై టీజీఐసీసీసీలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీపీ సజ్జనార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. నగరంలోని హాట్ స్పాట్లు, నేరప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం నుంచి నగరవ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 100 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తనిఖీల కోసం 7 ఎ÷-లాటూన్ల అదనపు పోలీస్ బలగాలు మోహరిస్తున్నట్లు వివరించారు సీపీ సజ్జనార్. మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10 వేల జరిమానా, 6 నెలల జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, వీలింగ్, రేసింగ్‌లపై జీరో టాలరెన్స్ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీలకు వెళ్లేవారు డెసిగ్నేటెడ్ డ్రైవర్ లేదా క్యాబ్ వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. పబ్‌లు, హోటళ్లలో వేడుకలకు డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి 1 గంట వరకే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు సీపీ సజ్జనార్. శబ్ద కాలుష్య నిబంధనలు ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్‌లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాలు, అశ్లీల నృత్యాలకు యాజమాన్యాలదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళల భద్రతకు 15 షీ టీమ్స్ మఫ్టీలో నిఘా ఉంటాయని వివరించారు.

# దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి)

అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ప్రభుత్వానికి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో జరిగిన సర్పంచులు, వార్డ్ మెంబర్‌ల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తిచేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా ఈ ప్రభుత్వం పూర్తిచేయలేదని విమర్శించారు.కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ గర్జిస్తున్నారని, ఆయన గర్జనకు సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి కేసుల పేరుతో నిరాధారమైన లీకులు ఇస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిజంగానే మేలుచేసి ఉంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేదని, కానీ ఓటమి భయంతో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. నామినేటెడ్ పద్ధతిపై ఆయన ధ్వజమెత్తారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి భయంతో ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లడంలేదని, నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేస్తూ కాలక్షేపం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలు పెడితే రైతులు తగిన బుద్ధి చెబుతారనే భయం ముఖ్యమంత్రిలో ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయదారులు, కూలీలు ప్రభుత్వంపై తీవ్ర కోపంతో ఉన్నారని, ఆ ప్రభావం ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. రైతుబంధు, కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల భరోసా వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్‌పై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే.. రైతులకు మంచి చేశామన్న నమ్మకం ఉంటే.. సహకార ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు. ఎన్నికల నుంచి కాంగ్రెస్ ఎన్ని రోజులు తప్పించుకున్నా, ప్రజాక్షేత్రంలో ఆ పార్టీని నిలదీయడం ఖాయమని కేటీఆర్ స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల చిత్తశుద్ధితో ఉంటే వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ కేవలం కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే, కేసుల గురించి వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకు రావాలని, ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. హోంమంత్రి కూడా ఆయనే కాబట్టి ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు.

# అక్రమ వలసదారులకు ట్రంప్ గాలం

(మొదటి పేజీ తరువాయి)

వీడేందుకు అంగీకరించిన వారికి ఇస్తామన్న స్టైఫండ్‌ను మూడు వేల డాలర్లకు పెంచినట్లు పేర్కొంది. స్వదేశానికి వెళ్లిపోయేందుకు ఉచితంగా విమాన ప్రయాణ సదుపాయానికి ఇది అదనమని తెలిపింది. ఈ హాలీడే ఆఫర్ ఈ ఏడాది చివరి వరకు మాత్రమేనని సోషల్ మీడియాలో ఓ ప్రకటన చేసింది.డీహెచ్ఎస్ ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి 19లక్షల మంది అక్రమ వలసదారులు స్వచ్ఛందంగా దేశాన్ని వీడిపోయారని సమాచారం. వీరిలో కొన్ని వేల మంది సీబీపీ హోమ్ యాప్‌ను వినియోగించు కున్నట్లు తెలిసింది. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తొలి ఆరు నెలల్లోనే 1.5లక్షల మందిని బహిష్కరించగా.. దాదాపు 13వేల మంది స్వచ్ఛందంగా వెళ్లిపోయినట్లు తెలిసింది. ఈ గణాంకాలకు సంబంధించి అధికారిక సమాచారం వెలువడలేదు. అక్రమ వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వందలాది మందిని అరెస్టు చేస్తోంది. అనంతరం వారిని నిర్బంధ కేంద్రాలకు తరలిస్తోంది. ఈ క్రమంలో స్వచ్ఛందంగా అమెరికా వీడాలనుకునే వారికి ప్రోత్సాహకంగా వెయ్యి డాలర్లు ఇస్తామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఈ ఏడాది మేలో ప్రకటించింది. ఇందుకోసం కస్టమ్స్ అండ్ బార్డర్ ప్రొటెక్షన్ హోమ్ యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించింది. అటువంటి వారిని నిర్బంధించాల్సిన అవసరం లేకుండా చూస్తామని, బలవంతంగా స్వదేశానికి తరలించాల్సిన జాబితా నుంచి తొలగిస్తామని పేర్కొంది. అంతేకాదు వారిపై విధించిన జరిమానాలపైనా మినహాయింపు ఇస్తామని చెప్పింది. ప్రభుత్వం అందిస్తోన్న ఈ ప్రత్యేక ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోని అక్రమ వలసదారులకు అరెస్టు, బహిష్కరణ మాత్రమే మార్గమని డీహెచ్ఎస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు అటువంటి వారికి అమెరికాకు మళ్లీ తిరిగి వచ్చే అవకాశమే ఉండదని స్పష్టం చేస్తున్నారు.

# సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

మంచి పాలన అందించి, పంచాయతీలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతారని.. మీరంతా ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వారందరికీ సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో.. నవంబర్ 11, 14, 17 తేదీల్లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని అగ్రస్థానంలో నిలిచింది. మూడు దశల్లో మొత్తం 6821 స్థానాల్లో గెలుపొందింది. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 3520 స్థానాలను కైవసం చేసుకుంది. బీజేపీ 703 స్థానాల్లో గెలిచింది. ఇతరులు 1654 స్థానాలను గెలుచుకున్నారు.

# గ్రామాలకు ఇక పల్లెవెలుగు ఎలక్ట్రిక్ బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

చెందినవైనా తప్పనిసరిగా ఏసీవే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1,450 బస్సులు కూడా ఈవీనే కొనుగోలు చేయాలని సూచించారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి జిల్లాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ముందుగా ఏర్పాటు చేయాలని, వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ప్రవేశపెట్టే ఈ బస్సుల రోడ్ మ్యాప్‌పై సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

# రవాణాశాఖ డిప్యూటి కమిషనర్ కిషన్ నాయక్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

డాక్యుమెంట్స్, బంగారం స్వాధీనం చేసుకున్నట్టు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాల్లో అక్రమ ఆస్తులను గుర్తించామన్నారు. హైదరాబాద్‌లో ఆరు చోట్ల, నిజామాబాద్‌లో మూడు చోట్ల, నారాయణఖేడ్‌లో 3 చోట్ల సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. నారాయణఖేడ్‌లో 30 ఎకరాలు, నిజామాబాద్‌లో 10 ఎకరాల భూమికి సంబంధించి అక్రమ ఆస్తులను గుర్తించినట్లు వెల్లడించారు. పాట్ మార్కెట్ లోని అజిత్ గోల్డ్ దుకాణంలో కిషన్ నాయక్ పేరిట ఉన్న బంగారాన్ని తీసుకువచ్చి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒక కిలో బంగారంతో పాటు, నిజామాబాద్‌లో లహరి అంతర్జాతీయ హోటల్, అపార్ట్‌మెంట్లకు సంబంధించిన పత్రాలను గుర్తించారు. డాక్యుమెంట్ విలువ ప్రకారం రూ.12 కోట్ల పైగా అక్రమ ఆస్తులు గుర్తించామని, బహిరంగ మార్కెట్లో వాటి విలువ రెండింతలు ఉండవచ్చని ప్రాథమికంగా అంచనాకు వచ్చామన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని అతని బంధువు విజయ్ ఇంట్లో పలు డాక్యుమెంట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. కిషన్ నాయక్ కస్టడీలోకి తీసుకొని మరిన్ని వివరాలు తెలుసుకుంటామని ఏసీబీ అధికారులు చెబుతున్నారు.

# తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. '

# 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా యూరియా యాప్

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాకుండా 217 మంది కౌలు రైతులు కూడా 678 యూరియా బస్తాలు ఈ యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని, మొదటి రోజు అక్కడక్కడ తలెత్తిన సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రైతులు కూడా ఈ యాప్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని, వారికి వారి ఊరిలో ఏ డీలర్ దగ్గర ఎంత స్టాక్ ఉందో తెలుస్తుందని, తద్వారా వారు బుక్ చేసుకొని, వారికి నచ్చిన సమయంలో షాప్ వద్దకు వెళ్లి ఒటిపి చూపించి కొనుగోలు చేసారని తెలిపారు. ఈ రెండు రోజుల్లో యాప్ విజయవంతం కావడంతో, ఈ యాప్ ను మరికొన్ని రోజులు పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి సిద్ధం కావాల్సిందిగా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ రోజు రైతునేస్తంలో కూడా రైతులకు యాప్ పై గల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ రబీ సీజన్‌కు గాను రాష్ట్రానికి 5.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని, యూరియా వినియోగం అధికంగా ఉండే జనవరి, ఫిబ్రవరి నెలల కు గాను సరిపడ యూరియాను ముందస్తుగానే తెప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# అక్రిడేషన్ కమిటీల్లో యూనియన్లకు ప్రాతినిధ్యం

**హైదరాబాద్,డిసెంబర్ 23** : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడేషన్ ల జారీ కోసం నూతన మార్గదర్శకాలతో జి.వో. జారీ చేసింది. రాష్ట్ర స్థాయి కమిటీలో యూనియన్ల ఎంపిక కోరకు మంగళవారం పత్రిక నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ఆ నోటిఫికేషన్ ప్రకారం అర్హులైన జర్నలిస్టు యూనియన్లు ఈ నెల 29వ తేదీ లోపు సమాచార శాఖ కమిషనర్ కు తమ ప్రతిపాదనలను అవసరమైన ధ్రువపత్రాలతో పాటు సమర్పించాల్సిందిగా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వినియోగదారుడా మేలుకో- జాతీయ వినియోగదారుల దినోత్సవం

**చర్చ:- హుస్నాబాద్:సిద్దిపేట జిల్లా** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ నందు మంగళవారం నాడు వినియోగదారుల క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. వినియోగదారులు చట్టాలు, హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మరియు తూనికలు, కొలతలు, కల్తీ, సైబర్ నేరాలు మొదలగు విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలిపారు. 1986 వినియోగదారుల రక్షణ చట్టం అమలును పురస్కరించుకొని డిసెంబర్ 24 నాడు జాతీయ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటామని తెలుపుతూ, ఆధునిక కాలంలో సైబర్ మోసాల వలన నిరక్షరాస్యులు ముఖ్యంగా గ్రామీణ యువత మోసపోతున్నారని తెలిపారు. వినియోగదారుల ఫోరంల ద్వారా న్యాయం పొందవచ్చునని తెలుపుతూ వారి రక్షణకై ప్రభుత్వం కలిగిస్తున్న అనేక చట్టాల పట్ల అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన పందిళ్ళ శంకర్ మాట్లాడుతూ కల్తీ ఆహార పదార్థాల వలన ప్రజలు అనారోగ్య బారిన పడడమే కాకుండా విలువైన సమయాన్ని ధనాన్ని వృధా చేసుకుంటున్నారని తెలిపారు. వినియోగదారులను చైతన్యపరచుటకై కళాశాల స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించడం పట్ల హర్ష%శీ% వ్యక్తం చేశారు. నాణ్యత ప్రమాణాలను సూచించే అగ్ మార్క్, హాల్ మార్క్ గురించి తెలుపుతూ వినియోగదారుల భద్రతకై చేసిన రేరా చట్టం, ఐ ఆర్ డి ఏ ఐ చట్టం, మరియు వివిధ రకాలైన సైబర్ చట్టాల గురించి అవగాహన కలిగించారు. వినియోగదార క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ ను నిర్వహించి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వినియోగదారుల క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ వి . చంద్రమౌళి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. వి. అనిల్ కుమార్, డా. బాలరాజు, డా. నైనా దేవి, డా.అనిత, డా.షబీ ఫాతిమా, విజయ, సుధా మాధురి,రాజ్యలక్ష్మి,లక్ష్మి,శ్రీనివాస్, రమేష్, మజీద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పూర్వ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు 21వ వర్ధంతి వేడుకలు

మంగళవారం రోజున పూర్వ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు గారికి ఘనంగా నివాళులర్పించినప్రముఖ సంఘ సేవకులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో పీవీ జ్ఞానభూమిలో పూర్వ ప్రధాని భారతరత్న పీవీ నరసింహారావు 21 వర్ధంతి సందర్భంగా వారి ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించిన ప్రముఖ సంఘ సేవకులు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్ర బోస్ గారు వారు రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించి పువ్వులతో ఘనంగా నివాళులర్పించారు వారి ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రాంత వ్యక్తి ప్రధానమంత్రి కావడం ఎంతో గర్వించదగ్గదని వారిని కొనియాడారు ఆర్థిక సంస్కరణల పితామహుడు అని వారన్నారు వారికి భారతరత్న రావడానికి మా సంకల్ప సంస్థ ద్వారా రాష్ట్రపతికి లెటర్ విన్నపం చేసినట్టు ఆయన గుర్తు చేశారు పూర్వ ప్రధాని పీవీ నరసింహారావు గారి వంగర గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం వారి చరిత్రను భావితరాలకు అందించేందుకు ఒక మ్యూజియాన్ని గ్రంథాలయాన్ని ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు ఈ నివాళులు కార్యక్రమంలో వారి వెంట వారి కుటుంబీకులు పివి మదన్ మోహన్ రావు గారు పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ నాగుల శ్రీనివాస్ యాదవ్ నాగేశ్వరరావు పివి కుటుంబంలో అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

# పనులు చేసి ప్రజల మెప్పు పొందండి

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**





**చర్చ:- మానకొండూర్** గ్రామాభివృద్ధి కోసం మంచి పనులు చేయడం ద్వారా సర్పంచులు ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం గన్నేరువరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నూతన సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులతో ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొత్తగా పంచాయతీ పగ్గాలు చేపట్టిన పాలకవర్గాలు గ్రామ సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. ముఖ్యంగా పరిశుభ్రత, ప్రజారోగ్యం, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చడం,వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా పారదర్శకంగా పాలన అందించడం ద్వారా ప్రజల మెప్పు పొందాలన్నారు. ఈ సమావేశంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, చీమలకుంటపల్లి, చొక్కారావుపేట, గుండ్లపల్లి, గుండ్లపల్లి ఎక్స్ రోడ్, హన్మాజీపల్లి, ఖాసీంపేట , చొక్కారావుపల్లి గ్రామాల సర్పంచులు,ఉపసర్పంచులు, వార్డు సభ్యులు హాజరయ్యారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన చికిత్స

**- లాప్రోస్కోపిక్ సర్జరీ ద్వారా గ్లాడ్ బ్లాడర్ స్టోన్ తొలగింపు.**



**చర్చ: పెద్దపల్లి:** గత కొద్ది రోజులుగా కడుపు నొప్పితో బాదపడుతున్న కాల్వశ్రీరాంపుర్ మండలం వెన్నంపల్లికి చెందిన మహిళ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రాగ పరీక్షించిన వైద్యులు గ్లాడ్ బ్లాడర్ లో 14 స్టోన్లు గుర్తించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా డా. అమర సింహా రెడ్డి, లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ ఆపరేషన్ ను విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ సర్జరీలో పాల్గొన్న వైద్యుల బృందం డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ విష్ణు చంద్రిక, డాక్టర్ స్వాతి మరియు డాక్టర్ భవాని లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక పరిజ్ఞానంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోగలరని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కార్మికులకుపిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

**- ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోటరామాంజనేయులు.**





**చర్చ, సత్తుపల్లి:** కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాన్ని వెంటనే కల్పించేలా అధికారులు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అధికారులను కోరారు. కల్లూరు మున్సిపాలిటీ కార్మికుల సమస్యల గురించి ఏర్పాటుచేసిన సమావేశం ఏఐటియుసి జిల్లా సమితి సభ్యులు దామాల దయాకర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత శాలరీ రాక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సమయంలో విధులేని పరిస్థితుల్లో నిరవధిక సమ్మె నోటీసును ఇవ్వడం జరిగిందన్నారు. సమ్మె నోటీస్ పై స్పందించి రెండు నెలల జీతాలను విడుదల చేసిన మున్సిపల్ కమిషనర్, అధికారులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా పెండింగ్ లో ఉన్న ఐదు నెలల శాలరీ నీ కూడా వీలైనంత త్వరగా విడుదల చేస్తే తాము సంతోషిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. శాలరీతోపాటు పిఎఫ్ ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కూడా వెంటనే కల్పించాలని ఆయన ఈ సందర్భంగా అధికారులను కోరారు. జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించేందుకు జరిగే పోరాటంలో కార్మికులు కలిసి రావాలన్నారు.ఏఐటియుసి నాయకత్వం ఇచ్చిన పిలుపులో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాన్ని నిర్వహిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సో ర్సింగ్ వర్కర్స్ యూనియన్ కల్లూరుమున్సిపాలిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఓడల కృష్ణమూర్తి,సయ్యద్ వజీర్ మియాలి, సహా య కార్యదర్శులు చింతపల్లి శీను, సుధాకర్, యశోద, ఉపాధ్య క్షులు నల్లగట్ల చిన్నా , వేము చార్లెస్, మోదుగు సీతమ్మ, లక్కినేని ప్రవీణ్ ,అంజలి , కోశాధికారి కంభంపాటి ప్రకాష్, సోషల్ మీడి యా సభ్యులు జగదీష్, గోపయ్యలి తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి కళాశాల విద్యార్థుల ప్రతిభ

**- రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక**





**చర్చ, సత్తుపల్లి:** మండల పరిధిలోని గంగారం స్వయంప్రతిపత్తికలిగినసాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలపాలిటెక్నికల్ విభాగం విద్యార్థినీ, విద్యార్థులకు ఇటీవల జనవరి 19,20 తేదీల్లో కొత్తగూడెం రుద్రంపూర్ పాలిటెక్నిక్ గవర్నమెంట్ పాలిటెక్నికల్ క్రీడా కళాశాల క్రీడా మైదానంలో జిల్లాస్థాయి పాలిటెక్నికల్ క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ జిల్లాస్థాయి పాలిటెక్నికల్ క్రీడా పోటీల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విభాగం విద్యార్థినీ, విద్యార్థులు అనేక క్రీడల్లో పాల్గొని విజయాలు కైవసం చేసుకోవడం జరిగింది. అంతేకాకుండా అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని కళాశాలప్రిన్సిపాల్ డాక్టర్.పూటుకూరి.శేషారత్న కుమారి తెలియజేశారు.మొత్తం పది కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడం జరిగిందని చెప్పారు. తమ కళాశాలకు చెందిన వాలీబాల్ టీం వచ్చే నెల జనవరి తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు హాజరు కావాల్సి ఉంటుందని తెలియజేసారు.

విజయం సాధించిన టీంల వివరములు.

01) వాలీబాల్ విన్నర్స్
02) గర్ల్స్ వాలీబాల్ రన్నర్స్
03) బ్యాట్మింటన్ బాయ్స్ డబల్ రన్నర్స్.
04) బ్యాట్మింటన్ గర్ల్స్ సింగిల్స్ రన్నర్స్.
05) బ్యాట్మింటన్ గర్ల్స్ డబుల్స్ రన్నర్స్.
06) లాంగ్ జంప్ గర్ల్స్ సెకండ్.
07) 200 మీటర్ గర్ల్స్ సెకండ్ మొదలగు అనేక క్రీడల్లో విజయం సాధించారు.

కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ కేవలం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు మాత్రమే నాలుగవసారి విజయాలు సాధించి జిల్లాకి పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేశారని తెలుపుతూ రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో కూడా విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని మంచి విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విజయం సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు క్రీడలతో పాటు దేశభక్తిని కూడా పెంపొందించుకోవాలని కోరారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్.యాకూబ్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు.కళాశాల డిప్లొమా డీన్ తోమంద్రు.రాంబాబు , డిపార్టుమెంటు హెచ్ ఓఎస్ లు విద్యార్థినీ,విద్యార్థులను అభినందించిన వారిలో ఉన్నారు.

# హుస్నాబాద్ ను జిల్లాగా చేయాలి

# హుస్నాబాద్ అంటేనే పోరాటాల ఖిల్లా








**చర్చ:- హుస్నాబాద్:** ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూహుస్నాబాద్ అంటేనే పోరాటాల ఖిల్లా ఉద్యమాల గడ్డ ఏ ఉద్యమమైన హుస్నాబాద్ నుండి మొదలు కావాల్సిందే అటువంటి నాయకత్వం ఉంది ఇటు పొట్లపెల్లి లో స్వయంభు రాజరాజేశ్వర దేవస్థానం, అటు ఉమ్మాపూర్ గుట్టల్లో బయన్నదేవుడు, ఇటువైపు కొత్త కొండ వీరభద్ర స్వామి మరోవైపు సమ్మక్క సారలమ్మ, సర్వాయి పాపన్న ఈ విధంగా ఇంకా ఎన్నో దేవస్థానాలు పుణ్యక్షేత్రాలు, ఆసియా ఖండంలో అతిపెద్దదైన స్తూపం, ఉమ్మాపూర్ గుట్టల్లో వెనుకటి ఆనవాళ్లు పెద్ద పెద్ద రాళ్లతో నిర్మించబడిన గోడలు హుస్నాబాద్ ఎల్లమ్మ జాతర రాయికల్ వాటర్ ఫాల్స్ గట్ల నర్సింగాపూర్ లక్కాకులమ్మ ఆహ్లాదకరమైన గుట్టలు ఎటు చూసినా కరీంనగర్, సిద్దిపేట్, హనుమకొండ ఇలా మూడు జిల్లాలకు 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది ఈ ప్రాంతంలో ఎక్కువగా హరిజన, గిరిజన ప్రజలు నివాసం ఉంటారు ఇక్కడ ప్రజలు అనారోగ్యంతో బాధపడితే 40 కిలోమీటర్ల దూరం ఉన్న మూడు జిల్లాలకు వెళ్లాల్సిందే ప్రమాదం ఎక్కువైతే మధ్యలో మరణించాల్సిందే, ఇక్కడి పిల్లలు పై చదువుల కోసం మూడు జిల్లాలకు వెళ్లాలి ఇక్కడ నుండి ప్రయాణం చేసి పాఠశాలకు గాని కళాశాలలకు గాని వెళ్లాలంటే సమయం ఉండదు ఒకవేళ హాస్టల్ లో ఉండాలంటే డబ్బులు ఉండవు . ఇక్కడ రైతులు పండించిన అనేక రకాల పంటలను అమ్ముకోవాలంటే వాహన సదుపాయం లేక దగ్గరలో ఉన్న దళారులకు తక్కువ ధరకుఅమ్ముకోవాల్సిందే ఇలా చెప్పుకుంటూ పోతే విద్య, వైద్యం, ఉపాధి లేక ఎన్నో అవస్థల పాలవుతున్నారు హుస్నాబాద్ వాసులు అందుకే ఇవన్నీటిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడున్న ప్రభుత్వం మంత్రిగారు స్పందించి హుస్నాబాద్ ను కరీంనగర్ జిల్లాలో కలపకుండా కరీంనగర్ జిల్లా నుంచి మూడు మండలాలుసిద్దిపేట జిల్లా నుంచి మూడు మండలాలు హన్మకొండ జిల్లా నుంచి మూడు మండలాలు తీసి హుస్నాబాద్ లో ఉన్నటువంటి ఏడు మండలాలను కలుపుకొని 16 మండలాలతో హుస్నాబాద్ ను జిల్లా చేసినట్లయితే అన్ని సదుపాయాలుహుస్నాబాద్ లో ఉంటాయి కాబట్టి ఎవరికి ఏ నష్టం జరగకుండా హుస్నాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతుందని తెలియజేస్తూ హుస్నాబాద్ ను జిల్లా చేయాలని కోరుతున్నాను.

# స్తంభంపల్లి బ్రిడ్జి పనులను వెంటనే చేపట్టాలి- సీపీఎం డిమాండ్

**నడి రోడ్డుపై బైఠాయించి నిరసన**




**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండలం స్తంభంపల్లి గంజి వాగుపై చేపట్టిన బ్రిడ్జి పనులను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని చేస్తూ సీపీఎం పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ చేసిన తప్పిదం వల్ల సామాన్య ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది ప్రభుత్వం మరియు స్థానిక రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేల నిర్లక్ష్యానికి నిదర్శనమని పార్టీ నేతలు మండిపడ్డారు. ప్రజల కష్టాలను గమనించకుండా పనులను మధ్యలోనే వదిలేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఎం బోయిన్‌పల్లి మండల శాఖ హెచ్చరించింది. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రామంచ అశోక్, మండల నాయకులు కుదుకల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో సిపిఎంను ఆదరించిన ప్రజలకు ధన్యవాదాలు

**- స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఒంటరిపాటు చేయడంలో విజయం సాధించాము**

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**




**చర్చ, కొత్తగూడెం** మూడు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం ను ఆదరించి గెలిపించిన ప్రజలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ధన్యవాదాలు తెలిపారు. స్థానిక మంచికంటి భవన్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిలా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా ఎనబై నాలుగు పంచాయతీల్లో సిపిఎం విజయం సాధించిందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పదిహేను సర్పంచులు,పద్దెనిమిది ఉప సర్పంచులు, నూట తొంభై ఒక్క వార్డు మెంబర్లు గెలిచారని తెలియజేశారు. డబ్బు మద్యం ఏరులై పారుతూ కుల సమీకరణలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో నిజాయితీగా సిపిఎం అభ్యర్థులను గెలిపించారని,కుల మత ధన రాజకీయాలు నడుస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో సిపిఎం విజయం సాధించడం చారిత్రాత్మకమైనదని అన్నారు.గతం కంటే బలం పెరిగిందని అన్నారు.స్వల్ప తేడాతో కొన్ని పంచాయతీలు ఓడిపోయామని అన్నారు.ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని గ్రామాల అభివృద్ధికి సుపరిపాలన అందించడానికి ఉపయోగిస్తామని అన్నారు.బీజేపీనీ ఒంటరిపాటు చేయడంలో జిల్లాలో విజయం సాధించామని గ్రామాల్లో బీజేపీ ఎదుగుదలను నివారించగలిగామని అన్నారు. ప్రజల ఇచ్చిన తీర్పు వలన తమపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.ప్రజలకు జవాబు దారీగా గ్రామాల్లో పరిపాలన అందిస్తామని తెలిపారు.డబ్బు మద్యం కుల సమీకరణలను ఓడించి నిజాయితీగా సీపీఎంకు ఓటేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, ఎం జ్యోతి, ఎంబి నర్సారెడ్డి, అన్నవరపు సత్యనారాయణ,కే బ్రహ్మాచారి,కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు,రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ,కొండపల్లి శ్రీధర్,ఎస్ ఏ నబీ,చిరంజీవి నాయుడు,సున్నం గంగ,పద్మ,మ ర్మం చంద్రయ్య, వీర్లరమేష్, పిట్టల అర్జున్, గడ్డం స్వామి, రాంబాబు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



**చర్చ, సత్తుపల్లి:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో పలు సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలు చేపడుతూ, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఆశీర్వదిస్తున్నారని ఆయన అన్నారు.బీఆర్ఎస్ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు..రెండు సంవత్సరాల పాటు ఫామ్ హౌస్‌లో గడిపి నిన్నో మొన్నో బయటకు వచ్చిన కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకని రావట్లేదు అని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధిగా, ప్రముఖ ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకి హాజరు కాలేకపోవడం ప్రజాస్వామ్యానికి అవమానమన్నారు.తోలు వలుస్తాం' అని మాట్లాడడం సరైంది కాదు. ప్రజలకు పనికొచ్చే కార్యక్రమాలు తీసుకువస్తున్నాం కాబట్టే కాంగ్రెస్ బలపరిచిన 85% సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించారు, అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.తెలంగాణ అభివృద్ధికి నాయకులు, పారిశ్రామికవేత్తలు దేశవ్యాప్తంగా తరలివస్తున్నారని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పారదర్శక పాలనకు నిదర్శనమని ఆయన చెప్పారు.ప్రజలే మాకు ఆధారం, ప్రజలే బీఆర్ఎస్ నేతలకు సరైన బుద్ధి చెబుతారు," అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదల పొట్టగొట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి

**- ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా వామపక్షాల నిరసన**



**చర్చ, కొత్తగూడెం**గ్రామీణ పేదల పొట్టగొట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని వామపక్షాల నాయకులు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రాంజీ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో జీవో కాపీలను దద్దం చేసి నిరసన తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఊక్లా మాట్లాడుతూ గ్రామీణ పేదలకు పని హక్కును గ్యారెంటీ చేసే ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు నష్టం చేసే రాంజీ అనే సంక్షేమ పథకాన్ని తీసుకొచ్చిందని విమర్శించారు. తన అధికారాన్ని ఉపయోగించుకొని బిజెపి క్రమంగా వారి ఎజెండాలను అమలు చేస్తోందని జాతీయ ఉద్యమ నాయకుల పేర్లను పూర్తిగా తొలగించే కుట్రలు చేస్తుందని అందులో భాగమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తుందని ఆరోపించారు. గాంధీ పేరు ఇష్టం లేకనే మోడీ ప్రభుత్వం మొత్తం పథకాన్ని రద్దు చేస్తుందని దీనివలన గ్రామీణ పేదలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం వలన వ్యవసాయ సీజన్ లేని సమయంలో కూలీలు మాత్రమే కాకుండా రైతులు మరియు అన్ని తరగతుల బలహీన వర్గాల ప్రజలు ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని ఇది గ్రామాల్లో ప్రజలు వలసలు పోకుండా స్థానికంగానే పనిచేసుకునే పరిస్థితి కల్పించిందని అన్నారు. యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు వామపక్షాలు పార్లమెంట్లో ఆందోళన చేసి గ్రామీణ పేదలకు రక్షణగా ఉపాధి హామీ పథకాన్ని సాధించారని కానీ నేటి బిజెపి ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దుచేసి మతకోణంలో రాంజీ పేరు కలిసి వచ్చే విధంగా కొత్త సంక్షేమ పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. పేదల కడుపు నింపాల్సిన ప్రభుత్వం తమ సొంత ఎజెండాను అమలు చేయడం కోసం వారి పొట్ట కొడుతుందని దుయ్యబట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేస్తే కేంద్ర బిజెపి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవడానికి పేదలను సమీకరించి వామపక్షాల ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు భూక్య రమేష్ మాచర్ల శ్రీను ధర్మ అభిమన్యు నాగకృష్ణ యూసఫ్ ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలి




**చర్చ : వైరా** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (పనికి ఆహార పథకం) పథకానికి మహాత్మా గాంధీ పేరుని తొలగించాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ చర్యను నిరసిస్తూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ గారి పేరును కొనసాగించాలని వైరా మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైరా తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి%ౌతహసీల్దార్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్,పట్టణ అధ్యక్షులు దారా వెంకటకృష్ణ రావు,ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివారావు (వాసు),వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు డా.పెరుమాళ్ళ కృష్ణ మూర్తి,కొణతాలపల్లి వెంకట సుబ్బారావు,నూకల ప్రసాద రావు,సముద్రాల మురళీకృష్ణ,యండ్రపూడి శివ శంకర్,మిట్టపల్లి వినోద్ కుమార్,తెల్లాకుల సందీప్,వజినేపల్లి చక్రవర్తి,వజినేపల్లి రవి కుమార్,గజ్జల భాస్కర్,బోనగిరి సతీష్,కటకం శివ కృష్ణ,జెల్లా అవినాష్,ఖాజా కృష్ణ మూర్తితదితరులు పాల్గొన్నారు

# పహానిలో ఉన్న పేరు ఎలా మాయమైంది?

**- ఆర్టీఐ అడిగితే 'రికార్డులే లేవు' అంటున్న అధికారులు**

**- సుజాతనగర్ తహసీల్దార్ కార్యాలయంపై తీవ్ర ఆరోపణలు**





తహసీల్దార్ వారి కార్యాలయము :: సుజాతనగర్
ప్రజా సమాచార అధికారి & నాయబ్ తహసీల్దార్:: సుజాతనగర్
(సమాచార హక్కు చట్టం, 2005)

ఆర్.సి. నెం.RTI/ B/1148/2022, తేది:04.11.2025

మెమో

విషయము: సమాచార హక్కు చట్టం, 2005 – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా –కొత్తగూడెం డివిజన్ – సుజాతనగర్ మండలం శ్రీ శనగ వెంకట లక్ష్మణరావు ,S/o స్వామి,నివాసం:విద్యానగర్కాలనీ,చుంచుపల్లి మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా – సమాచార హక్కు చట్టం -2005 ప్రకారం కోరిన సమాచారం నిమిత్తమై –సంబంధిత సమాచారం అందించుట గురించి.

సూచన :
1. శ్రీ శనగ వెంకట లక్ష్మణరావు ,S/o స్వామి,నివాసం:విద్యానగర్కాలనీ,చుంచుపల్లి మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దరఖాస్తు తేది:01.08.2025.
2. శ్రీయుత గౌరవ RTI Commission, Hyderabad గారి appeal no.3283/SIC-AR/2023,Dated:24/10/2025.

-000-


పై సూచన (1) ననుసరించి, శ్రీ శనగ వెంకట లక్ష్మణరావు ,S/o స్వామి,నివాసం:విద్యానగర్కాలనీ,చుంచుపల్లి మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారు సమాచార హక్కు చట్టం -2005 ద్వారా ఈ క్రింద తెలిపిన విధంగా సమాచారమును కోరి వున్నారు.

| దరఖాస్తుదారుడు కోరిన సమాచారం | అందజేయుచున్న సమాచారం |
| --- | --- |
| [illegible] | మీరు కోరిన సమాచారమునకు సంబంధించి,గతంలో అనగా ది:25/08/2021 నాడు ఈ కార్యాలయం నుండి సమాచారం ఇచ్చి ఉన్నారు. మరల మీరు కోరిన సమాచారం పహాని నకలును జతచేయనైనది. తదుపరి sy.no.1089,1090,1084,1109,1073,1073ఊ, వీటికి సంబంధించి పహాని నకలును 1952 నుండి 1966 వరకు గతంలోనే ఈ కార్యాలయము నుండి Rc.No.B/1142/2022, Date.05-11-2022ద్వారా ఇచ్చియున్నారు. మరల అట్టి పహానిలను ఇందు వెంట జతచేయునైనది. తదుపరి పట్టాదారులు సమర్పించిన డాకుమెంట్స్ ను కోరి వున్నారు. అట్టి వాటి గురించి కార్యాలయపు రికార్డు రూమును పరిశీలించగా అందుబాటులో లేవని తెలియజేయనైనది. మరియు ఇట్టి విషయాన్ని గతంలో కూడా మెమో ద్వార మీకు తెలియజేయనైనది. ఇట్టి సమాచారం నిమిత్తం మీరు వ్యక్తిగతంగా మా కార్యాలయముల రికార్డును పరిశీలించుటకు మీకు పూర్తి స్వేచ్ఛ కలదు. కావున మీరు ఇట్టి సమాచారం నిమిత్తం మా కార్యాలయ సమాచార హక్కు చట్టం -2005 ప్రకారం పరిశీలించుకోనవచ్చును.కావున ఈ మెమో ద్వార మీకు తెలియపరచనైనది. |

కావున మీరు కోరిన సమాచారము ఇందు వెంట జతపర్చడమైనదని తెలియపరచడమైనది.

ప్రజా సమాచార అధికారి
మరియు నాయబ్ తహసీల్దారు,
సుజాతనగర్.

శ్రీ శనగ వెంకట లక్ష్మణరావు ,S/o స్వామి,నివాసం:విద్యానగర్కాలనీ,చుంచుపల్లి మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి తగు సమాచారార్థం పంపనైనది.





**చర్చ, సుజాతనగర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని నిమ్మలగూడెం గ్రామంలో ఉన్న వారసత్వపు పట్టా భూమికి సంబంధించిన పహానిల విషయంలో అధికారుల నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. ఆర్టీఐ చట్టం%-%2005 ప్రకారం సమాచారం కోరినా, పొంతన లేని సమాధానాలతో బాధితుడిని అయోమయానికి గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆర్సీ నెంబర్ 1148/2022 (తేదీ: 04-11-2025) ప్రకారం సుజాతనగర్ మండల తహసీల్దార్ కార్యాలయానికి దాఖలైన ఆర్టీఐకి వచ్చిన సమాచారం ప్రకారం, సర్వే నెంబర్ 1073 ఊ లోని పట్టా భూమి 1950 నుంచి 1986%-%87 వరకు శనగ స్వామి అనే వ్యక్తి పేరుతో పహానిల్లో నమోదు అయి ఉంది. అయితే, 1987%-%88 మరియు 1988%-%89 సంవత్సరాల పహానిల్లో ఆ పేరు అకస్మాత్తుగా కనిపించకుండా పోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ఈ నేపథ్యంలో "పహానిలో ఉన్న పేరు తర్వాత ఎలా తొలగించబడింది?" అనే అంశంపై బాధితులు ఆర్టీఐ యాక్ట్%-%2005 ద్వారా స్పష్టమైన వివరణ కోరగా, సుజాతనగర్ మండల ఎమ్మార్వో కార్యాలయం నుంచి "ఆ సంవత్సరాలకు సంబంధించిన పహానిలు మా కార్యాలయంలో లభించడం లేదు. మీరు వచ్చి రికార్డులు పరిశీలించుకోవచ్చు" అంటూ ఒక మెమో మాత్రమే పంపించారు.అంతేకాక, అసలు అవసరమైన పహాని నకలులను జిరాక్స్ రూపంలో కూడా అందించకుండా, సంబంధం లేని పత్రాలను పంపిస్తూ "ఇదే మీరు అడిగిన సమాచారం" అని పేర్కొనడం బాధితులను మరింత అయోమయానికి గురి చేస్తోందని ఆరోపిస్తున్నారు. ఒక సంవత్సరం వరకు పహానిలో స్పష్టంగా ఉన్న పేరు, తర్వాతి సంవత్సరాల్లో ఎలా మాయమైందన్న కీలక ప్రశ్నకు మాత్రం అధికారులు సమాధానం చెప్పడంలేదని బాధితుల వాపోతున్నారు.ఈ వ్యవహారంతో న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలో తెలియక బాధితుడు చివరకు పత్రిక విలేఖరిని ఆశ్రయించి తన గోడును వెళ్లబోసుకున్నాడు. అధికారుల తప్పిదాల వల్ల అమాయకులు కోర్టులు, మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విసిగిపోతూ కన్నీళ్లు మున్నీరవుతున్నాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ అంశంపై అర్జీదారుడు శనగ వెంకట లక్ష్మణరావు, తన భూమికి సంబంధించిన పహానిల్లో జరిగిన మార్పులపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతున్నాడు.రికార్డులు "కనిపించడం లేదు" అని లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వడం అధికారుల అలసత్వానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పహానిల మాయపై స్పష్టత తీసుకువచ్చి బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# వైరా మున్సిపాలిటీ 1వ వార్డు లోని సెమీ క్రిస్మస్ వేడుకలు





**చర్చ:వైరా** ఇట్టి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి వార్డు ప్రజలకి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, కార్యదర్శి కట్ల రంగారావు,వైరా టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్న రాజశేఖర్,టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి,ఆత్మ కమిటీ డైరెక్టర్ జాలాది రామకృష్ణ వీరితో పాటు వైరా మున్సిపాలిటీ 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుడిగి వెంకన్న,ఉపాధ్యక్షులు దురిశెట్టి నరసింహరావు, 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గిరాల జాకోబు,రాయపూడి శ్రీను, దుగ్గిరాల బాలస్వామి,గాజుల మహేష్, రాయపూడి రాజు,పుల్లూరి మహేష్,దుగ్గిరాల మహేశ్,మొకర అశోక్,మద్దెల సిలవ రాజు,దాసరి వినోద్, బర్రె పుల్లయ్య,తిరుపతిరావు,రాయపూడి సాగర్,కడారి రాకేష్, బూరుగు బాలయేసు,బీక్యా,సాయి, రాయపూడి విష్ణు,రాయపూడి వంశీ, కడారి కరుణా సాగర్,రాయపూడి రవిచంద్ర,వీరితో పాటు వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు....

# సిపిఐ శతవసంతోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- 26న జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీకి పార్టీ శ్రేణులు కదలిరావాలి
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల, చంద్రగిరి



**చర్చ,కొత్తగూడెం** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతవసంతోత్సవాల సందర్భంగా ఈ నెల 26న బస్తీల్లో, గ్రామాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం శేషగిరిభవన్'లో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శతాబ్ద కాలంగా ప్రజల హక్కుల కోసం, శ్రమజీవుల పోరాటాలకు సిపిఐ అగ్రభాగాన నిలిచిందని తెలిపారు. ఈ చారిత్రక సందర్భాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. శతవసంతోత్సవాల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో జరగాలన్నారు. సిపిఐ చరిత్ర, పోరాటాలు, త్యాగాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు సిపిఐ పోషించిన పాత్ర విశిష్టమైందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై ఉద్యమాలు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శతవసంతోత్సవాలు కొత్త తరానికి సిపిఐ ఆలోచనా విధానాన్ని చేరువ చేసే అవకాశం అని పేర్కొన్నారు. అదేవిధంగా 26న ఓల్డ్ డిపో సెంటర్ నుంచి పోస్టాఫీసు సెంటర్ వరకు జరిగే శతవసంతోత్సవాల ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు యూసుఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, రమణమూర్తి, నేరెళ్ల శ్రీనివాస్, మర్రి గోపి, బోయిన విజయకుమార్, మండల రాజు, సత్యనారాయణాచారి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సామాజికంగా సమాజసేవలో ముందుండాలి

- కొల్లి ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం
- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల
- ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న కొత్వాల



సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజికంగా సమాజసేవలో ముందుండాలి అని, కొల్లి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని, ప్రశంసనీయమని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణం పరిధిలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆవరణలో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, హైదరాబాద్ బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ వారి ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల పాల్గొని, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సమాజ సేవ ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు.

ఈ కార్యక్రమంలో 300 మందికి పైగా ప్రజలు పరీక్షలు చేయించుకోగా, లికాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ చైర్మన్ గూడూరు సత్యనారాయణ, అనుబోస్ విద్య సంస్థల చైర్మన్ తలశిల భరత్, కొత్తగూడెం కార్పొరేషన్ చైర్మన్ సుజాత, మల్లెల రవిచంద్ర, కొల్లి కల్పనా చౌదరి, రూప్లా, కొండం వెంకన్న, వై వెంకటేశ్వర్లు (వైపీ), తదితరులు పాల్గొన్నారు

# నారు మడిని సందర్శించిన వ్యవసాయ విస్తరణ అధికారి-శ్రీలత



**చర్చ:- అక్కన్నపేట:** అక్కన్నపేట మండలం చౌట కుంట తండాలో మంగళవారం ఏఈఓ శ్రీలత రైతు మాలోతు కిషన్ నారు మడిని సందర్శించడం జరిగింది.యాసంగిలో నారుమడికి సిద్ధం చేసుకున్న రైతులు వాతావరణ మార్పుల కారణంగా నారు సరిగా పెరగకపోవడం,ఎర్రగా మారడం జరుగుతుంది.దీనివల్ల రైతులు అధిక మోతాదులో రసాయనాలు వాడడం జరుగుతుంది.దీని వల్ల ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని తెలిపారు. నారుమడి పెరగకపోవడం, ఎర్రగా మారడం వంటి సమస్యలకు గల కారణాలు:నేలలో తేమలేకపోవడం,కలుపు మొక్కలు, పురుగు, అధిక నీరు నిల్వ ఉండడం వల్ల నారు పెరగకుండా ఉంటుంది.దీనికి రైతు తీసుకోవలసిన జాగ్రత్తలు నారుమడి ప్రతిసారి ఒకే మడిలో కాకుండా మార్చాలి,ఎత్తులు వంపులు లేకుండా సరిచూసుకోవాలి.మడి దున్నిన వారం రోజుల తర్వాత మొలక అలకాలి.నాటు వేసే వారం ముందు కార్బోఫ్యూరాన్ 3గ్ గుళికలు ఎకరాకు కిలో చొప్పున వేయడం వల్ల మొగిపురుగు నివారించవచ్చని,నీరు నిల్వ ఉండకుండా చూడాలి.ఈ జాగ్రత్తలు పాటిస్తే నారుమడి బాగా పెరుగుతుందని వివరించారు.

# 2025 నేర సమీక్షా సమావేశం

**జిల్లాలో తగ్గిన నేరాలు.**

**14% క్షీణతతో రికార్డు.!**

**ఫ్రెండ్లీ, విజిబుల్ పోలీసింగ్ ద్వారా పెరిగిన ప్రజల నమ్మకం.**

**డ్రగ్స్ రహిత జిల్లా దిశగా అడుగులు**

**గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతం**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బీ గీతే**



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుల స్నేహపూర్వక విధానం మరియు పోలీసుల పారదర్శక పనితీరు విధానం వలన ప్రజలలో పోలీసులపై విశ్వాసం పెరిగిందని, జిల్లాలో గ్రామస్థాయిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారి () వ్యవస్థ బలోపేతం చేసి శాంతిభద్రతల పర్యవేక్షణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని రాజన్న సిరిసిల్ల ఎస్పీ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్పీ నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎస్పీ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి విద్యార్థినీ, విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడంతో పాటుగా జిల్లాలో అవగాహనా ర్యాలీలు, 2%థ% రన్ నిర్వహించడం జరిగిందని అన్నారు. 2025 సంవత్సరంలో మహిళా రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతూ జిల్లా షీ.టీం విద్యాసంస్థలలో, మహిళలు పని చేసే ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమాల ద్వారా మహిళల్లో, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు సైతం పూర్తి స్థాయిలో పోలీస్ సేవలు విస్తరించాలనే ఉద్దేశ్యంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే, మెసేజ్ యువర్ ఎస్పీ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా బాధితులు, ఫిర్యాదుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా పోలీస్ అధికారులను సంప్రదిస్తున్నారని, బాధితులకు సత్వర న్యాయం చేకూరడంతో పాటు పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగిందని అన్నారు. 2025 సంవత్సరంలో జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామపంచాయితీ ఎన్నికలు విజయవంతం పూర్తి చేసామన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం నేరాలు (14.03%) గణనీయంగా తగ్గాయని అన్నారు.

గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య 13.94% తగ్గాయని తెలిపారు.

**రోడ్ సేఫ్టీ, అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం...**

విద్యార్థులు, వాహనదారులను ప్రధానంగా లక్ష్యంగా చేసుకుని రోడ్డు భద్రతపై క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో జిల్లా స్థాయి రోడ్డు భద్రత అవగాహన సమావేశం కూడా నిర్వహించామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు, ప్రమాదాల నివారణకు వాహనాల వేగాన్ని తగ్గించడానికి ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో సైన్ బోర్డ్స్, రబ్బర్ స్ట్రిప్స్ ,అప్రోచ్ రోడ్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

షీ టీమ్ మరియు భరోసా సిబ్బంది పాఠశాలలు, కళాశాలలు, మహిళలు పనిచేసే ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వలన బాధితులు ముందుకు వచ్చి సంబంధిత నిందితులపై ఫిర్యాదులు చేయడంతో ఈ సంవత్సరంలో కేసుల సంఖ్య పెరిగిందన్నారు.

**ప్రాపర్టీ రికవరీ...**

2024లో 428 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా, వాటిలో 273 కేసులు ఛేదించి రూ.48,53,205ల విలువైన ఆస్తి రికవరీ చేయడం జరిగిందన్నారు. 2025 సంవత్సరంలో 339 ప్రాపర్టీ కేసులు నమోదు కాగా, వాటిలో 144 కేసులు ఛేదించి రూ. 39,53,137 విలువైన ఆస్తి రికవరీ చేయడం జరిగిందన్నారు. గత ఏడాది ప్రాపర్టీ రికవరీ శాతం 31.58% కాగా... ఈ సంవత్సరం 31.27% రికవరీ చేశామన్నారు.

జిల్లాలో వివిధ సందర్భాలలో దొంగిలించబడిన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఈ సంవత్సరం 799 మొబైల్ ఫోన్స్ గుర్తించి 611 ఫోన్స్ బాధితులకు అందజేశామని, 83% ఫోన్స్ రికవరీతో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని, ఇప్పటివరకు జిల్లాలో మొత్తంగా 2218 ఫోన్స్ బాధితులకు అప్పగించామన్నారు.

**సైబర్ నేరాలు...**

అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితులపై జిల్లా సైబర్ బృందం అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ చాకచక్యంగా దర్యాప్తు చేస్తున్నామని, ఫలితంగా మహారాష్ట్ర, బీహార్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, ఢిల్లీ తదితర రాష్ట్రాలలో సైబర్ మోసగాళ్లను అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చేసామన్నారు.

సమాజంలో నేరాలకు పాల్పడిన ఎవరూ శిక్షల నుండి తప్పించుకోవద్దని, పోలీసు శాఖ, ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో పూర్తి అవగాహనతో విచారణలు చేపట్టి, పటిష్టమైన న్యాయ నిరూపణ ద్వారా ఈ సంవత్సరం 95 కేసులలో నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకున్నామన్నారు.

2024 సంవత్సరంలో క్లూస్ టీమ్ 175 కేసులకు గానూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 32 కేసులను, 2025 సంవత్సరంలో 104 కేసులకు గానూ 14 కేసులను ఛేదించి నేరస్తులను అరెస్ట్ చేశామని తెలిపారు.మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ సహాయంతో 27,599 మందిని తనిఖీ చేసామని, లైవ్ స్కానర్ సహాయంతో 796 మంది అనుమానిత వ్యక్తులను, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన 41 మందిని, 757 మంది నేరస్తుల ఫింగర్ ప్రింట్స్ తీసుకుని తనిఖీ చేసామన్నారు.

**రౌడీ షీట్స్...**

జిల్లాలో తరుచు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై మొత్తంగా 121 రౌడీ షీట్లు అమలులో ఉన్నాయని, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా పరిధిలో 2025 సంవత్సరంలో 04 పీడీ యాక్టులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. డయల్-100 కాల్ ద్వారా జిల్లాలో ఏ ప్రాంతంనుండైనా నేర సమాచారం అందుకున్న 5 నిమిషాల వ్యవధిలో బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షేత్ర స్థాయిలో సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

**గల్ఫ్ ఛీటింగ్ కేసులు...**

గల్ఫ్ కు పంపిస్తానని మోసం చేసిన 38 కేసులు నమోదు చేసి 28 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి మొబైల్ నెంబర్ ను క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం చేసి గల్ఫ్ ఏజెంట్లను సంప్రదించే ముందు వారి సమాచారం కోసం ఇన్స్పెక్టర్ నెంబర్ ను సంప్రదించాల్సిందిగా అవగాహన కల్పించామన్నారు అధిక వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై 12 కేసులు నమోదు చేసి, నిందితులకు 1,80,000/- జరిమానా విధించామన్నారు. పీడీఎస్ రైస్ అక్రమ రవాణాపై 55 కేసులు నమోదు చేసి 76 మందిని అరెస్ట్ చేసి 438 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ ను సీజ్ చేసామని తెలిపారు. గేమింగ్ యాక్ట్/ జూదంలో 44 కేసుల్లో 249 మందిపై కేసులు నమోదు చేసి రూ=4,88,060/- సీజ్ చేసామన్నారు.

**మాదక ద్రవ్యాల నిర్మూలన..**

2025 సంవత్సరంలో గంజాయి నిందితులపై 02 హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయడం జరిగిందని, మాదకద్రవ్యాల నివారణే లక్ష్యంగా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించామని, పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేసామని తెలిపారు. అనుమానిత వ్యక్తుల వద్ద, గతంలో గంజాయి కేసులలో ఉన్న నిందితుల వద్ద గంజాయి నమూనాలు గుర్తించడానికి జిల్లాలో %ఉ=ఖ+ ఘబా జెబెం ల అన్ని పోలీస్ స్టేషన్ లలో అందుబాటులోకి తీసుకువచ్చి విస్తృతంగా టెస్ట్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు పాఠశాల, కళాశాల విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు 5కే రన్ %ఉ% 2కే ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్ విద్యా సంస్థలు, బస్టాండ్లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో నిరంతరం పోకిరీలపై నిఘా ఉంచుతూ మహిళా చట్టాలపై వివిధ అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మీ కోసం కార్యక్రమంలో భాగంగా ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు సైబర్ సెక్యూరిటీ, షీ టీమ్, రోడ్ సేఫ్టీ, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్, గుట్కా, జూదం మరియు మహిళల భద్రత, కమ్యూనిటీ పోలీసింగ్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడానికి గ్రీవెన్స్ డే, మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రజల వద్ద నుండి 924 ఫిర్యాదులు స్వీకరించి చట్ట ప్రకారం న్యాయం జరిగేటట్లు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో నిరంతరం విధుల నిర్వర్తించే పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకూడదని మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి జిల్లాలోని పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ఆపదలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడం పోలీస్ శాఖ కర్తవ్యమని భావించి వరదల్లో చిక్కుకున్న ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించామని, జిల్లాలో ఈ సంవత్సరం భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న సుమారు 38 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా గంభీరావుపేట మండలం నర్మాలలోని ఎగువ మానేరు జలాశయం వద్ద పశువుల కాపర్లు చిక్కుకుపోగా వెంటనే స్పందించి, సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణ సహాయక చర్యలు చేపట్టామని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా డ్రోన్ల ద్వారా ఆహార పదార్థాలు చేరవేసి, ఆర్మీ హెలికాప్టర్ల ద్వారా 8 మందిని సురక్షితంగా రక్షించగలిగామన్నారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట, మల్లారెడ్డిపేట గ్రామాలలో వరదల్లో చిక్కుకున్న ఇద్దరు వ్యక్తులను ఎస్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో సహాయక చర్యలు చేపట్టి సురక్షితంగా రక్షించామన్నారు.

**గ్రామపంచాయతీ ఎన్నికలు...**

మూడు విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్సిడెంట్ ఫ్రీ అండ్ ఫెయిర్ గా అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సుమారు 900 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేసి ఎన్నికలు విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసామన్నారు. ఎన్నికల సందర్భంగా 13కేసులు నమోదు కాగా, 29,05,720 రూ..లను సీజ్ చేశామని, 102 మద్యం కేసుల్లో 1577.36 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నామని అన్నారు.

**భవిష్యత్ ప్రణాళికలు...**


జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి, ఆరోగ్య పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన మందులను అందజేస్తామని తెలిపారు. జిల్లాలో ట్రాఫిక్ నియంత్రణకు మద్యంతో ప్రధాన కూడళ్లలో, జిల్లా సరిహద్దుల్లో %ఆవ్వా=% /సీసీటీవీ కెమెరాల సంఖ్యను పెంచుతూ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, అదనంగా, వాహన తనిఖీలు నిర్వహించే పోలీసు సిబ్బందికి బాడీ వోర్న్ కెమెరాలు అందించి, పారదర్శకతను పెంచడంతో పాటు అవాంఛ్య సంఘటనలను నివారించే చర్యలు చేపడుతామని తెలిపారు. జిల్లాను మాదక ద్రవ్యరహితంగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, గంజాయి సేవించే వారిని గుర్తించి, కౌన్సెలింగ్ కార్యక్రమాల ద్వారా మార్గనిర్దేశం చేస్తూ, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దొంగతనాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లాలో నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తున్నట్లు, అన్ని కోణాల నుంచి కేసులను సమగ్రంగా దర్యాప్తు చేసి కేసుల ఛేదనను 100 శాతం రికవరీ సాధిస్తామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ సైబర్ నేరాలు, క్లూస్ టీమ్‌లు, పై పోలీసు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, దర్యాప్తులను వేగవంతం చేసి నేరాలపై పూర్తి స్థాయిలో నియంత్రణ సాధిస్తామని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందని, జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించి,, మున్సిపాలిటీలు మరియు సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామన్నారు.

# పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలతో నేడు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న భారతదేశం - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, సత్తు మల్లేశం

- ప్రధానిగా దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసిన గొప్ప నేత పీవీ నరసింహారావు - కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైద్యుల అంజన్ కుమార్



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి-** మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు పలువురు నాయకులు పి.వి. నరసింహారావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బహుభాషా కోవిదుడు, 1991 నుండి 1996 వరకు ఈ దేశానికి ప్రధానమంత్రిగా పనిచేసి, పారిశ్రామిక విధానాలను ప్రవేశపెట్టడంతో గ్లోబలైజేషన్ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం చేసిన గొప్ప నాయకుడు పీవీ నరసింహారావు గారని, ప్రధానిగా పీవీ తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలతో నేడు ప్రపంచ దేశాలతో మనదేశం అన్ని రంగాల్లో పోటీ పడుతుందని సత్తు మల్లేశం, వైద్యుల అంజన్ కుమార్, కర్ర రాజశేఖర్ అన్నారు. పీవీ మన ప్రాంతానికి చెందిన వారు కావడం మనందరం గర్వించదగ్గ విషయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఏఐసీసీ అధ్యక్షునిగా, అనేక సంస్కరణల ద్వారా భారతదేశ ప్రధానిగా ఈ




%శ్రీ%దేశానికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకువచ్చినా, మైనారిటీ ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్ ని ఆర్థిక శాఖ మంత్రిగా నియమించి ఈ దేశాన్ని ముందుకు నడిపించి, వారి పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన పీ.వీ సేవలను స్మరించుకుంటూ, ఆయన చేపట్టిన చర్యలను కొనియాడుతూ కాంగ్రెస్ శ్రేణులుగా మేమంతా వారి ఆశయ సాధన కోసం, వారు కన్న కలలను నెరవేర్చడానికి కృషి చేస్తామన్నారు

# సమ్మక్క- సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

**- అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**






**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** రాబోయే జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్లో సమ్మక్క జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతర జరిగే ప్రదేశాల్లో అధికారులంతా సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. జాతర ప్రదేశాల్లో వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలం కేటాయించాలని, హైమాస్ లైట్,లు భారీకేడ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక మరుగుదొడ్లను నిర్మించాలని సూచించారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు జాతర ప్రాంతాల్లో నీటి వసతి కల్పించాలని తెలిపారు. జాతర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇప్పటికప్పుడు చెత్తాచెదారం సేకరించాలని మునిసిపల్, గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. తాత్కాలికంగా కరెంట్ పోల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు అమర్చాలని, జాతర ప్రాంతంలోని మట్టి రోడ్లపై దుమ్ము రాకుండా స్ప్రింకర్ ద్వారా నీటిని చల్లే ఏర్పాట్లు చేయాలని అన్నారు.కరీంనగర్ నగరానికి అనుకుని ఉన్న రేకుర్తి శివారులో గల జాతర ప్రాంతంలో జాతర జరిగే రోజుల్లో ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు విడుదల చేయాలనన్నారు. ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంచాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. జాతర జరిగే రోజుల్లో 108 వాహనం, మందులు, డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. పోలీస్, రెవెన్యూ, విద్యుత్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్, మున్సిపల్ తదితర శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. జాతర సమయాల్లో భక్తులకోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతరలో ఆపదమిత్ర వాలంటీర్ల సేవలు ఉపయోగించుకోవాలని తెలిపారు.

**జిల్లాలో 21 చోట్ల సమ్మక్క జాతర పోలీస్ బందోబస్తు ఏర్పాటు...**

**పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

కరీంనగర్ జిల్లాలో 21 చోట్ల సమ్మక్క జాతర జరుగుతుందని, జిల్లాలో ముఖ్యంగా రేకుర్తి, హుజురాబాద్, కేశవపట్నం, వీణవంక, జూపాక, చల్లూరు, చింతకుంట, హౌసింగ్ బోర్డ్ కాలనీలలో జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. అందుకు తగిన విధంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జాతర జరిగే ప్రాంతాల్లో పార్కింగ్ కు ప్రత్యేక స్థలం కేటాయించాలని సూచించారు. ముఖ్యంగా మెడికల్, ఫైర్ అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ, అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎన్.సుప్రియ, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధుల గుర్తింపు కార్యక్రమ సర్వేను పరిశీలించిన డాక్టర్ తుకారం రాథోడ్



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గారి కార్యాలయం భద్రాద్రి, కొత్తగూడెం. మంగళవారం అనగా 23 12.25 న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, శేఖరం బంజర యుపిహెచ్సి పరిధిలోని మంచి కంటి నగర్ ని సందర్శించడం జరిగినది. కుష్టు వ్యాధుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా మంచి కంటి నగర్ నందు జరుగుతున్న సర్వేను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా యూపీహెచ్సీని ఆకస్మిక తనిఖీని నిర్వహించి రికార్డులను పరిశీలించటం జరిగినది. వైద్య సిబ్బంది సకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సమయపాలన పాటించాలని సూచించడం జరిగినది పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యుపిఎస్సి వైద్యాధికారి మరియు డిపిఎంవో మోహన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.?

# శాంతి, సమానత్వాన్ని పాదుకొల్పుదాం

**- గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**





**చర్చ:- మానకొండూర్** సమాజంలో శాంతిని, సర్వమానవ సమానత్వాన్ని నెలకొల్పేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలోని కేవిస్సార్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి, ప్రేమ, దయ, కరుణ అందించిన క్రీస్తు మార్గం అనుసరణీయ మైనదన్నారు. క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన బోధనలు పాటిస్తూ క్రైస్తవ సోదరులు సమాజ సేవకు పునరంకితం కావాలని ఆయన కోరారు. ఇప్పటికే క్రైస్తవ సంఘాలు సమాజసేవలో కీలకంగా వ్యవహరిస్తాయని ఆయన కొనియాడారు. విద్యాసంస్థలు, ఆస్పత్రులను నెలకొల్పి ప్రజలకు మెరుగైన సేవలందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ క్రైస్తవ మతపెద్దలు, పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేక్ను కట్ చేశారు. ఈ వేడుకల్లో తహసీల్దార్లు సురేఖ(శంకరపట్నం),కర్ర శ్రీనివాస్ రెడ్డి (తిమ్మాపూర్), కనకయ్య(గన్నేరువరం), మానకొండూర్ ఉప తహసీల్దార్ సమ్మయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, వెల్ది,మద్దికుంట, బంజేరుపల్లి,చెంజర్ల, ఈదులగట్టెపల్లి గ్రామాల సర్పంచులు పెంచాల కిషన్ రావు, బుర్ర శ్రీధర్, తోట లత-శ్రీనివాస్, గొల్లెన కనకవ్వ-కొమురయ్య,మీస సత్యనారాయణ, కనకం సంపత్, పార్టీ నాయకులు రామిడి శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, కొండ్ర సురేష్, ఇర్ఫాన్, కనకం అశోక్,బక్కారెడ్డి,నాగిశెట్టి రాజయ్యతోపాటు పలువురు పాసర్లు, క్రైస్తవ సోదరసోదరీమణులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**చర్చ:- హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం. డి .రాము విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యా జీవితంలో కాకుండా ధైనిందిన జీవితంలో గణితం కీలక పాత్ర పోషిస్తుందని, సమస్యను విశ్లేషణ సామర్థ్యం, తార్కిక ఆలోచన రూపొందించడంలో గణితం ప్రధాన సాధన అవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు వివిధ రకాల గణిత మోడల్స్ ను తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. సిద్దిపేట జిల్లా శ్రీ చైతన్య పాఠశాలల జిఎం మధుసూదన్ రెడ్డి, కోఆర్డినేటర్ రాంబాబు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ విజయ్, సి ఇన్చార్జి శ్రీశైలం, సీనియర్ గణిత ఉపాధ్యాయులు రమేష్, సుమలత, ప్రైమరీ ఇన్చార్జిలు మమత, లహరిక లతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అందరి ఆకలి తీర్చే వాడే రైతు

**- రైతు గౌరవం అంటే దేశ గౌరవం.**

**- విశ్వశాంతి లో రైతు దినోత్సవం.**

**- ఆదర్శ రైతు సురేష్ కు సన్మానం.ం**




**చర్చ, సత్తుపల్లి:**
వ్యయం పెరిగినా వ్యవసాయం మరువని వాడు రైతు.పొలంలో నడుము మంచి దేశానికి వెన్నముకగా నిలిచేవాడు రైతు.నేలను దైవంగా భావించేవాడు.పంటను ప్రాణంగా ప్రేమించేవాడు. అందరి ఆకలి తీర్చేవాడు రైతు.అని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు."జాతీయ రైతు దినోత్సవం" పురస్కరించుకుని సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో ఆదర్శ రైతు కరుమంచి సురేష్ ను సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు గోగడ రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.రైతులు మన దేశానికి వెన్నెముక లాంటివారు. రైతులు లేకపోతే అనేకమందికి ఆహా రం, ఉపాధి లభించదు. రైతులు ఎండ, వర్షం, చలి అన్నీ తట్టు కుని సమస్యలు , అనేక కష్టాలు ఎదురైనా వారు సమాజం కోసం వ్యవసాయం కొనసాగిస్తారు. వస్త్ర పరిశ్రమ, ఆహార పరిశ్రమ, వాణిజ్యం వంటి రంగాలకు కూడా రైతులే ఆధారం. రైతుల తోనే దేశాభివృద్ధి సాధ్యం అన్నారు. అందుకే రైతులను గౌరవించాలి, వ్యవసాయ భూములను కాపాడాలి, ఆహారాన్ని వృథా చేయకూడదు."రైతులు సంతోషంగా ఉంటే దేశం సంపన్నంగా ఉంటుంది."ఆహార భద్రత రైతులపై ఆధారపడి ఉంటుంది.రైతులను గౌరవించడం అంటే దేశాన్ని గౌరవించడమే అన్నారు. వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ను సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిర్వాహకులు వెల్ది జగన్మోహన్రావు, జంగా సత్యనారాయణ, మందపాటి చెన్నారెడ్డి, సలీం, విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలరీస్ బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో, గౌరవనీయులు శ్రీ ఎం. బలరాం నాయక్ గారు (మాజీ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్) సింగరేణి సంస్థకు గత 7 సంవత్సరాలుగా అందించిన విశిష్ట సేవలను గుర్తించి ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.



**చర్చ : సింగరేణి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,**
సింగరేణి చరిత్రలో గత 100 సంవత్సరాలుగా బీసీలకు లేని గుర్తింపును మన అసోసియేషన్ వారి దృష్టికి తీసుకువెళ్లిన సందర్భంలో, బీసీలకు తప్పకుండా న్యాయం చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఆ హామీని కార్యరూపం దాల్చే విధంగా, సంస్థలో తొలిసారిగా చీఫ్ లైజన్ ఆఫీసర్ను నియమించడం, అలాగే అన్ని ఏరియాల్లో ఏరియా లైజన్ అధికారులను నియమించడం జరిగింది.అదేవిధంగా, మన ఆరాధ్య దైవమైన శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే గారి జయంతిని తొలిసారిగా అధికారికంగా నిర్వహించేందుకు అన్ని ఏరియాల్లో ప్రత్యేక నిధులను విడుదల చేశారు. అంతేకాకుండా, మన అసోసియేషన్ సెంట్రల్ కమిటీకి సింగరేణి క్వార్టర్ను ఆఫీస్గా అలాట్ చేసి, ఆ క్వార్టర్కు అవసరమైన మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులను కూడా మంజూరు చేయడం జరిగింది.మన అసోసియేషన్కు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న గౌరవ శ్రీ ఎం. బలరాం నాయక్ గారిని, అసోసియేషన్ తరపున చిరు సన్మానంతో గౌరవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ అమీర్ శెట్టి నాగేశ్వరరావు గారు, వైస్ ప్రెసిడెంట్ శ్రీ వెన్నం వెంకటేశ్వరరావు గారు, జనరల్ సెక్రటరీ శ్రీ నల్లపూరి రమేష్ గారు, చీఫ్ లైజన్ ఆఫీసర్ శ్రీ పి. హరి శంకర్ గారు, కార్పొరేట్ కమిటీ అడ్వైజర్ శ్రీ ఎడవల్లి యాదగిరి గారు, జాయింట్ సెక్రటరీ శ్రీ కె.వి. ప్రకాష్ గారు, ట్రెజరర్ శ్రీ కోల హరీష్ గారి ఆధ్వర్యంలో గౌరవనీయులు శ్రీ ఎం. బలరాం నాయక్ ఐఆర్ఎస్ గారిని శాలువతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేట్ కమిటీ నాయకులు శ్రీ జి. వెంకట స్వామి గారు, శ్రీ విజయ్ చందర్ గారు, శ్రీ వెంకటేశ్వర్లు గారు, శ్రీ నరేష్ గారు, శ్రీ మోహన్ గారు, శ్రీ కొత్త శ్రీనివాస్ గారు, శ్రీ చంద్రశేఖర్ గారు, శ్రీ సురేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన మాజీ ఏఐసీసీ ఎంపీ విశ్వనాథ్



**చర్చ, కొత్తగూడెం** కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు మంగళవారం సాయంత్రం 6 గంటలకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీవ్యవహారాల ఇంచార్జ్ మాజీ ఏఐసీసీ (ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ)ఎంపీ విశ్వనాథ్ గ్రంథాలయాన్ని సందర్శించి పాఠకులతో మాట్లాడి వారికి ఉన్నటువంటి సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు ఇంతగా గ్రంథాలయాలను అభివృద్ధి చేసిన వీరబాబు ను అభినందించారు. గ్రంథాలయాలకి కావలసినటువంటి మౌలిక సదుపాయాల గురించి అభివృద్ధి కార్యక్రమాలను గురించి అధికారులతో మాట్లాడి సర్వం సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉద్యోగాలు సాధించిన వారి కి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా గ్రంథాలయంలో ప్రతి అవసరంను చూస్తూ విద్యార్థులకు పరీక్ష పోటీదారులకు నిత్యం అందుబాటులో ఉన్న గ్రంధాపాలకురాలని ఈ సందర్భంగా సన్మానించారు. గ్రంథ పాలకురాలు యొక్క సేవలను గుర్తించి తనలాంటివారు రాబోయే తరానికి ఒక ఆదర్శం అని పొగిడారు వీరిని ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. అనంతరం విశ్వనాథ్ ను గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు గారు గ్రంథా పాలకురాలు శాలువాతో సత్కరించి వారి ఆశీస్సులను తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
బుధవారం,
డిసెంబర్ 24, 2025



# డిసెంబర్ 29, 30 తేదీలలో గోవాకు ఆర్టీసీ ప్రత్యేక బస్

**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** జిల్లా కేంద్రం రాజన్న సిరిసిల్ల నుండి మురుదేశ్వర్, గోకర్ణ, గోవా వంటి ప్రదేశాలకు రెండు ప్రత్యేక టూర్ ప్యాకేజీలు ఏర్పాటు చేసినట్లు సిరిసిల్ల ఆర్టీసి డిపో మేనేజర్ ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి టూర్ ప్యాకేజ్ మురుదేశ్వర్, గోకర్ణ, గోవా టూర్ కై ఈనెల 29న మధ్యాహ్నం 12 గంటలకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ నుండి బస్సు బయలుదేరి మురుదేశ్వర్, గోకర్ణ దేవాలయాల దర్శనం అనంతరం 31న గోవాకు చేరుకుంటుందని వివరించారు. అక్కడి నుండి బస్సు జనవరి 1న బయలుదేరి జనవరి 2 న సిరిసిల్లకు చేరుకుంటుందన్నారు. పెద్దలకు రూ. 4000, పిల్లలకు 2800 చార్జీలుగా నిర్ణయించినట్లు తెలిపారు.రెండవ టూర్ ప్యాకేజ్ గోవా టూర్ ప్యాకేజీలో భాగంగా ఈ నెల 30న మధ్యాహ్నం 12 గంటలకు సిరిసిల్ల కొత్త బస్టాండ్ నుండి డీలక్స్ బస్సు బయలుదేరి 31 నాడు గోవాకు చేరుకుంటుందన్నారు. తిరిగి జనవరి 2న బయలుదేరి జనవరి 3న సిరిసిల్లకు చేరుకుంటుందన్నారు. పెద్దలకు రూ .3600 పిల్లలకు రూ .2600 చార్జీలుగా నిర్ణయించినట్లు తెలిపారు టిఫిన్, భోజనం, వసతి మరియు దర్శనం టికెట్లు యాత్రికులే భరించాలన్నారు. ఆసక్తిగల ప్రయాణికులు వెంటనే టికెట్లు బుక్ చేసుకోవడానికి, మరిన్ని వివరాలకై సెల్ నెంబర్**9063403778, 9959225929, 6304171291, 9154298576**లలో సంప్రదించవచ్చని ప్రకటనలో తెలిపారు.

# ఎస్.ఐ.ఆర్ నిర్వహణపై కలెక్టర్లతో ఎన్నికల సంఘం సీఈవో సమీక్ష

- ఎస్.ఐ.ఆర్ నిర్వహణకు కట్టుదిట్టంగా సన్నద్ధం కావాలి
- ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి
- స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో ఎన్నికల సంఘం సీఈఓ
- సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్




**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** ఎస్.ఐ.ఆర్ నిర్వహణకు కట్టుదిట్టంగా సన్నద్ధం కావాలని ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణపై ఎన్నికల సంఘం సీఈఓ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.
ఎస్ఐఆర్ ప్రక్రియ గతంలో 2002లో నిర్వహించడం జరిగిందని ఎన్నికల సంఘం సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎస్.ఎస్.ఆర్ 2025 జాబితాలో 40 ఏళ్ళ కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిని ఎస్.ఐ.ఆర్ 2002 జాబితాతో మ్యాపింగ్ బూత్ స్థాయిలో 15 రోజులలో పూర్తి చేయాలని, రెండు జాబితాలో ఉన్న కామన్ వ్యక్తులకు ఎస్.ఐ.ఆర్ 2025 వర్తించదని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ 2002 లో పేర్లు లేకుండా తర్వాత ఓటర్ గా నమోదైన ఓటర్లందరి దగ్గరి నుంచి ఎస్.ఐ.ఆర్ 2025 లో దరఖాస్తులు స్వీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటాను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో పోల్చి చూసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి, 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ జాబితా రూపకల్పన అధికారికంగా ప్రారంభం కాగానే ఎన్యుమరేటరీ ఫారాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రింట్ చేసుకొని సంబంధిత పోలింగ్ బూత్ లకు పంపిణీ చేయాలన్నారు. ప్రతి ఇంటికి రెండు ఫారాల చొప్పున బి.ఎల్.ఓ దగ్గర అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ బిగిన్స్ కష్ట సమయాల్లో మీకు అండగా ముందు నేనే ఉంటా - సర్పంచ్ బలరాం




**చర్చ, నందాతండ** చుంచుపల్లి మండలం నందాతండ గ్రామపంచాయతీ, అంబేద్కర్ నగర్ లో నివాసం ఉంటున్న బడుగు మల్లయ్య సోమవారం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ బలరాం వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ బలరాం మాట్లాడుతూ, “ ఆర్థిక సహాయమే కాకుండా, ఈ కష్ట సమయంలో మీకు అండగా ఒక కొడుకులా ఉంటాను. ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా నాకు చెప్పండి” అంటూ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 7 వార్డు నెంబర్ పద్దం శ్రీలత వైఫ్ అఫ్ భార్గవ్, 5 వార్డ్ మెంబర్ వీరన్న, మాజీ వార్డు మెంబర్ తుంపురు శివ, వాటర్ ప్లాంట్ నరేష్, ఫోటోగ్రాఫర్ బూరుగు రాజేష్ గాంధీ, కామ్రేడ్ బానోత్ సురేష్, గ్రామస్తుడు బడుగు నరసింహారావు పాల్గొన్నారు.

# పోలీసులకు సైబర్ నేరాలు, డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ అవగాహన సదస్సు.

**- నకిలీ నోట్ల గుర్తింపు, డిజిటల్ అరెస్ట్ వంటి అంశాలపై పోలీసులకు శిక్షణ**










**కరీంనగర్ :** రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని ‘అస్త్ర’ హాలులో (ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ మరియు ట్రైనింగ్) కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ చెల్లింపులు, సైబర్ మోసాలు మరియు నకిలీ నోట్ల గుర్తింపుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించడానికి సదస్సు నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, నేరగాళ్లు అవలంబిస్తున్న కొత్త కొత్త పద్ధతుల పట్ల పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే బాధితులకు త్వరితగతిన న్యాయం చేయగలమని సూచించారు. ఈ సదస్సులో సైబర్ మోసాలు, సురక్షిత లావాదేవీలు, నకిలీ నోట్ల గుర్తింపు, ఫిర్యాదుల విధానం వంటి అంశాలపై పోలీసులకు ఆర్బీఐ అధికారులు కూలంకషంగా వివరించారు. సైబర్ మోసాలలో ఇటీవల సంచలనం సృష్టిస్తున్న ‘డిజిటల్ అరెస్ట్’, లాటరీ స్కామ్‌లు, అనుమానాస్పద లింకుల ద్వారా జరుగుతున్న నేరాలను వివరించారు. సురక్షిత లావాదేవీల కోసం మరియు వంటి సేవలను ఉపయోగిస్తున్నప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ముఖ్యంగాభద్రత గురించి వివరించారు. ?అసలు నోట్లకు, నకిలీ నోట్లకు మధ్య ఉండే తేడాలను ఎలా గుర్తించడం మరియు నోట్ రీఫండ్ నియమాల గురించి అవగాహన కల్పించారు. డిజిటల్ లావాదేవీల్లో పొరపాట్లు జరిగినప్పుడు లేదా మోసపోయినప్పుడు ఏ విధంగా ఫిర్యాదు చేయాలి, ఆర్బీఐ అంబుడ్స్‌మన్ సేవలను ఎలా పొందాలనే విషయాలను వివరించారు. ?నగదు రహిత లావాదేవీల వల్ల కలిగే ప్రయోజనాలు మరియు సైబర్ భద్రతా చిట్కాలను పోలీసు సిబ్బందికి ప్రాక్టికల్‌గా వివరించారు. ?ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ, ఆర్బీఐ అధికారులు, ఆర్బీఐ ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ మేనేజర్ సత్యజిత్ ఘోష్, మేనేజర్ ఖాదర్ హుస్సేన్, వెంకటరమణ, కమీషనరేటుకు చెందిన ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కిన్నెరసాని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం**
కిన్నెరసాని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు.ఏరు రివర్ ఫెస్టివల్‌లో భాగంగా మంగళవారం ఆళ్లపల్లి మండలం రాయపాడు గ్రామం నుండి మొతలగూడెం వరకు కిన్నెరసాని రివర్ వాక్ కార్యక్రమాన్ని విజజయవంతంగా నిర్వహించారు. ఉదయం 8.00 గంటలకు ప్రారంభమైన ఈ రివర్ వాక్‌లో యువత పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని, కిన్నెరసాని నది పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, నదుల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, యువతతో కలిసి రివర్ వాక్‌లో పాల్గొని వారితో మమేకమయ్యారు. నది తీర ప్రాంతాల వెంట సాగిన ఈ వాక్ సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న విస్తృత అవకాశాలు, కిన్నెరసాని నది పరిసర ప్రాంతాల సహజ సంపద, అలాగే జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాల విశిష్టతను యువతకు కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఉన్న అటవీ ప్రాంతాలు, నదులు, జలపాతాలు, ప్రకృతి వనరులు పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాల ప్రత్యేకతలను యువతకు వివరిస్తూ రివర్ వాక్ కార్యక్రమం ముందుకు సాగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కిన్నెరసాని నది జిల్లా జీవనాధారంగా ఉండటంతో పాటు పర్యావరణ సమతుల్యతకు కీలక పాత్ర పోషిస్తోందని



అన్నారు. నది చుట్టూ ఉన్న పచ్చని అడవులు, సహజ వనరులు, జీవ వైవిధ్యం భవిష్యత్ తరాలకు కాపాడాల్సిన అమూల్యమైన సంపద అని తెలిపారు. ఈ ప్రకృతి సౌందర్యాన్ని సంరక్షించుకుంటూనే దేశ విదేశాలకు పరిచయం చేస్తే జిల్లాలో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఏరు రివర్ ఫెస్టివల్ ప్రధాన లక్ష్యం జిల్లాలోని నదుల, పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రవాణా, స్థానిక ఉత్పత్తుల విక్రయాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని వివరించారు. యువత సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ద్వారా కిన్నెరసాని నది ప్రకృతి అందాలు, జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రపంచానికి తెలియజేయాలని కలెక్టర్ పిలుపుని చ్చారు. ఫోటోగ్రఫీ, వీడియోలు, డాక్యుమెం టరీలు, రీల్స్, బ్లాగుల ద్వారా ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కృషి చేయాలని సూచించారు. అదే సమయంలో నదులను కాలు ష్యరహితంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి దిశగా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి యం. పరంధామ రెడ్డి, స్థానిక అల్లపల్లి మండల ఎంపీడీవో శ్రీను, తహసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంఈఓ సంతా రావు, కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ చిన్న పాపయ్య, పంచాయతే సెక్రెటరీ వరుణ్, టి ఎన్జీవోస్ ఉద్యోగ సంఘాల నాయకులు భార్గవ్ చైతన్య, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ మహిధర్, నాగేంద్ర, ఆర్చెరీ కోచ్ కల్యాణ్, సైకిలింగ్ నాగేశ్వర రావు, ఉదయ్ కుమార్, టైక్వాండో రమేశ్, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, స్థానిక యువత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**





**చర్చ:- మానకొండూర్** గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం జరిగిన మానకొండూర్ మండలం నిజాయతీగూడెం గ్రామ పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. కొలువుదీరిన కొత్త పాలకవర్గం ప్రజల అవసరాలు తీర్చడంలో ముందుండాలన్నారు. నిజాయతీగూడెం గ్రామంలో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు నిధుల కేటాయించానని, ఇక ముందు కూడా నిధులిస్తానన్నారు.అంతే కాకుండా మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు గ్రామ సర్పంచ్ గా బోళ్ల సరిత-మురళీధర్, ఉప సర్పంచ్ గా ఆడెపు శ్రీలత, వార్డు సభ్యులుగా ఎడ్ల లక్ష్మారెడ్డి, కండెసారి ప్రసాద్, గుర్రం స్వప్న, బొలవేణి స్రవంతి, గడ్డి అయిలయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపీవో సతీష్ రావు ప్రమామం చేయించారుఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, పెద్దూరుపల్లి,మద్దికుంట సర్పంచులు హరీష్, బుర్ర శ్రీధర్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కుంబం చిరంజీవి, పార్టీ నాయకులు సాయిరి దేవయ్య, రామిడి తిరుపతి, కానిగంటి మల్లికార్జున్, కోండ్ర సురేష్, బి.ఓదెలు, పర్షరాములు,పంచాయతీ కార్యదర్శి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ నేత మాలోతు మురళి

**చర్చ, నందతండా**
రాందాస్ తండాకు చెందిన బడుగు మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న సీపీఐ (కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా) నాయకుడు మాలోతు మురళి వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలియజేస్తూ ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాలోతు మురళి మాట్లాడుతూ, బడుగు మల్లయ్య మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొని, సీపీఐ పార్టీ తరఫున తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైన సమయంలో పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.మృతుడి కుటుంబానికి న్యాయం, సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులతో మాట్లాడతామని



తెలిపారు. ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని, పేదలు, కార్మికుల పక్షాన పార్టీ నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# తెప్పోత్సవం,ముక్కోటి మహోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**- రోడ్డు ప్రమాదాల నియంత్రణ కొరకు నిత్యం వాహన తనిఖీలు చేపట్టాలి**

**- జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు**






**చర్చ భద్రాద్రి కొత్తగూడెం** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో మంగళవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలు నందు అధికారులతో సమావేశమయ్యారు. ముందుగా పంచాయితీ ఎన్నికలలో మరియు వర్టికల్స్ వారీగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణా చర్యలను చేపట్టాలని సూచించారు. సంవత్సరం చివరలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ,మద్యం సేవించి వాహనాలను నడిపే వారిపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ భాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి భాదితులకు న్యాయం చేకూర్చాలని తెలిపారు.పోక్సో కేసులలోని నిందితులకు త్వరతగతిన శిక్ష పడే విధంగా కృషిచేయాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా,మట్కా,క్రికెట్ బెట్టింగులు,కోడిపందాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు.ఈ నెల 29,30 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న తెప్పోత్సవం,ముక్కోటి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల సమన్వయంతో పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పార్కింగ్ స్థలాల ఏర్పాటు,రూట్ మ్యాప్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో నిత్యం రోడ్లపై సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.షీ టీమ్స్,భరోసా కేంద్రాల ఆవశ్యకత గురించి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసి భాధిత మహిళలకు అండగా ఉండాలని తెలిపారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఐటీ సెల్ సీఐ రాము,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి ఏ. నిరంజన్ రెడ్డి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ రూరల్

**- ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం**



**చర్చ :- కరీంనగర్** డిసెంబర్ 31, 2025 అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలంలోని అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించుకోవడం ప్రతి ఒక్కరి హక్కేనని, అయితే ఆ ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**అనుమతి లేని వేడుకలు, ర్యాలీలపై నిషేధం %–% చట్టపరమైన చర్యలు**

నూతన సంవత్సర వేడుకల పేరుతో మండలంలోని అన్ని గ్రామాలలో ప్రధాన కూడళ్లలో కేకులు కట్ చేయడం, బైక్ ర్యాలీలు నిర్వహించడం, అనుమతి లేకుండా పార్టీలను ఏర్పాటు చేయడం, డీజేలు మరియు భారీ సౌండ్ బాక్సులతో శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి చర్యలు చట్టరీత్యా నిషేధించబడినవని స్పష్టం చేశారు. ఈ నిషేధాలను ఉల్లంఘించిన వారిపై పోలీస్ పరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

కుటుంబంతో కలిసి ఇంట్లోనే వేడుకలు %–% యువత, తల్లిదండ్రులకు సూచనలు

జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసుల తరపున విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై తగిన పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ప్రజల క్షేమమే పోలీసుల ప్రధాన ధ్యేయమని, యువత క్షేమమే సమాజ భవిష్యత్తని భావించి ఈ సూచనలు జారీ చేయడం జరిగిందని సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, భద్రతతో ముందుకు సాగాలని సిఐ నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఓటరు జాబితా సవరణ, మ్యాపింగ్ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి

**- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ 15 రోజుల్లో పూర్తి చెయ్యాలి**

**- తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**చర్చ భద్రాద్రి కొత్తగూడెం** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ, డేటా మ్యాపింగ్ పనులను నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ అన్నారు.మంగళవారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఐటీడీఏ పీవో రాహుల్, అన్ని మండలాల తహసీల్దార్లతో ఓటరు జాబితా సవరణ, మ్యాపింగ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ, సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూసేకరణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ఉన్న డూప్లికేట్ ఎంట్రీలు, , బ్లర్ ఫోటోలు, ఇతర లోపాలను గుర్తించి నిబంధనల ప్రకారం సరిదిద్దాలని సూచించారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) సమన్వయంతో పని చేసి ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించాలని ఆదేశించారు.ఎఈఆర్ఓలు తమ పరిధిలో పూర్తి బాధ్యత తీసుకుని, బీఎల్ఓలకు రోజువారీ లక్ష్యాలను నిర్ధేశించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన నిర్వహించి ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించి మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. వెబ్‌సైట్‌లో అందుబాటు లో ఉన్న హౌస్ నంబర్, పేరు, ఈపిక్ నంబర్ సెర్చ్ ఆప్షన్లు డేటా మ్యాపింగ్‌ను సులభతరం చేస్తున్నాయని తెలిపారు. అవసరమైన చోట్ల అదనపు సిబ్బంది, కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.రేపు అన్ని మండలాల్లో తహసీల్దారులు ఒకటి ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రం, మరొకటి తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఎంపిక చేసి మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా స్థాయికి తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా మ్యాపింగ్ పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితా మ్యాపింగ్‌ను 15 రోజుల్లోపు పూర్తి చేయాలని, అత్యంత జాగ్రత్తగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణను 15 రోజుల్లోపు పూర్తి చేయాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు. ఈ కెనాల్ కోసం అన్నపురెడ్డిపల్లి, బూర్గంపాడు, అశ్వాపురం, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, జూలూరుపాడు, కొత్తగూడెం, ములకలపల్లి, పాల్వంచ, సుజాతనగర్ మొత్తం 11 మండలాల్లో అవసరమైన భూసేకరణకు సంబంధించిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వేయర్లు ప్రతిరోజూ ఏ మండలాల్లో ఎంతవరకు సర్వే పూర్తయిందో పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి చర్ల, దుమ్ముగూడెం, మణుగూరు మండలాల్లోని 30 గ్రామాల్లో భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీతారామ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ, సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూసేకరణ పనులను భద్రాచలం సబ్ కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు. తహసీల్దార్లు తమ పరిధిలోని పీపీసీ కేంద్రాలు, రైస్ మిల్లులను నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన అశ్వరావుపేట చెక్‌పోస్ట్ వద్ద ఇసుక, ధాన్యం అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు 'మన ఇసుక %–% మన వాహనం' కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని తహసీల్దారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపరెంట్ ధారా ప్రసాద్, భూసేకరణ సిబ్బంది యాసీన్, ఎన్నికల శిక్షకుడు సాయికృష్ణ, ఎలక్షన్‌సెల్‌సిబ్బంది నవీన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల ఫిట్ నెస్ కే అధిక ప్రాధాన్యత

**- ఆధునిక జిమ్ ను ప్రారంభించిన జగిత్యాల జిల్లా ఎస్పీ**



**చర్చ, జగిత్యాల:** పోలీస్ విధులు సమర్థంగా నిర్వహించాలంటే శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆధునిక వ్యాయామశాల (జిమ్) ను ఎస్పీ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు పోలీస్ సిబ్బంది రోజువారీ విధుల్లో అనేక ఒత్తిళ్లు, దీర్ఘకాలిక డ్యూటీలు, రాత్రి పహారాలు, అత్యవసర పరిస్థితుల్లో పని చేయాల్సి ఉంటుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో శారీరక ఫిట్‌నెస్ ఎంతో కీలకమని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే పోలీస్ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని స్పష్టం చేశారు. ఈ జిమ్‌లో ఆధునిక వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఖాళీ సమయాల్లో వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, వ్యాయామాన్ని రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని ఎస్పీ సూచించారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా పోలీస్ విధుల్లో ఎంతో అవసరమని అన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన ప్రాధాన్యాలలో ఒకటని, ఈ జిమ్ ద్వారా సిబ్బందిలో ఉత్సాహం పెరిగి, విధుల్లో మరింత సమర్థత సాధించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు కష్టపడుతున్న పోలీస్ సిబ్బందికి ఇలాంటి సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ, రఘుచందర్, రాములు ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్, కిరణ్ కుమార్, వేణు, సైదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కరీంనగర్ లో "కిసాన్ గ్రామీణ మేళా"

**- హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరు**



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** రైతులు, మహిళా సంఘాలు మరియు గ్రామీణ ప్రజల ఆర్థిక ప్రగతిని కాంక్షిస్తూ, 'కిసాన్ జాగరణ్' ఆధ్వర్యంలో కరీంనగర్ వేదికగా మరోసారి భారీ ఎత్తున కిసాన్ గ్రామీణ మేళా ను నిర్వహిస్తున్నట్లు కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. గత 2022, 2023 సంవత్సరాల్లో నిర్వహించిన ప్రదర్శనలకు తెలంగాణలోనే అత్యధిక సంఖ్యలో రైతులు హాజరైన రికార్డు ఉందని, ఈసారి అంతకు మించి వినూత్న కార్యక్రమాలతో మేళాను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ లేదా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే ప్రదర్శనలకు దూరప్రాంత రైతులు వెళ్లలేకపోతున్నారని, అందుకే రైతు చెంతకే సాంకేతికతను తీసుకురావాలనే ఉద్దేశంతో కరీంనగర్‌ను వేదికగా ఎంచుకున్నట్లు ఆయన తెలిపారు.

మేళాలో లాభదాయక ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు సూచనలు ఇవ్వనున్నట్లు, కేవలం వరిసాగుకే పరిమితం కాకుండా పామాయిల్, పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం వంటి మార్గాల ద్వారా ఎకరాకు కనీసం లక్ష రూపాయల ఆదాయం ఎలా పొందాలనే అంశంపై రైతులకు దిశానిర్దేశం చేయనున్నామన్నారు. నీరు నిలిచే పొలాల్లో మత్స్య సాగుకు కృషి చేస్తున్నట్లు, ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్ పరివాహక ప్రాంతాల్లో నీరు నిలిచిపోయి వరి పంట దెబ్బతింటున్న పొలాల్లో.. చేపలు, రొయ్యల పెంపకం ద్వారా అధిక లాభాలు గడించే విధానాలను అధికారులు వివరిస్తారని తెలిపారు. చింతకుంట ఎఫ్‌పిఓ (శంకరయ్య ఆధ్వర్యంలో రూ. 2 కోట్ల టర్నోవర్), కోనరావుపేట ఎఫ్‌పిఓ (పురుషోత్తం రావు – తేనెటీగల ప్రాజెక్ట్), బోయినపల్లి ఎఫ్‌పిఓ (వేణుగోపాల్ రావు) సాధిస్తున్న విజయాలను ఆదర్శంగా తీసుకుని ఇతర రైతులను చైతన్యపరచనున్నారు. యూరియా బుకింగ్ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్ వినియోగం, తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు తెచ్చే తేనెటీగల పెంపకం, గీత కార్మికుల కోసం చెట్లు ఎక్కే ఆధునిక పరికరాలపై అవగాహన కల్పిస్తారు. ఈ మేళాలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అనుభవజ్ఞులైన ప్రగతిశీల రైతులు పాల్గొని తమ అనుభవాలను పంచుకోనున్నారు. రైతులు, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సర్పంచ్ హేమీయ ను సన్మానించిన జర్నలిస్టులు



**చర్చ: వైరా** వైరా మండలం విప్పలమడక సర్పంచ్ గా విజయం సాధించిన జర్నలిస్ట్ మేడా సంపత్ సతీమణి మేడ హేమియ చక్రపాణి సంపత్ ను మంగళవారం వైరాలోని పలువురు జర్నలిస్టులు సంపత్ నివాసం నందు కలిసి శుభాకాంక్షలు చెప్పడంతో పాటు సంపత్ హేమీయ చక్రపాణి దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జర్నలిస్ట్ కుటుంబంలో తోటి జర్నలిస్ట్ సతీమణి గ్రామ సర్పంచ్ గా గెలవడం ఎంతో ఆనందమని అన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు, మేడ సూర్యప్రసాద్, సూతకాని ప్రేమ్ చంద్ ,పులి క్రిష్ణర్జున్ రావు, మెరుగు కృష్ణ, సత్తెనపల్లి లక్ష్మాచారి, ఆది శ్రీకాంత్, చింతల వసంతరావు, సూతకాని శ్రీకాంత్, నల్లమోతు శ్రీను, ధర్మపురి రవితేజ ,వెన్నపుస వీరారెడ్డి,గుండ్ల ప్రశాంత్, మామిళ్ళపల్లి విజయ్, సూతకాని శ్రీకాంత్ ,రుద్రాక్ష చారి, మోదుగు వినోద్ ,పమ్మి రాజు ,గొల్లమందల బాబు, సత్తెనపల్లి నరసింహారావు

# 'రెండోసారి ఆపరేషన్ ఎందుకు చేశారు - రూ.20 లక్షలు చెల్లించండి'



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి భుజం ఎముక దాని స్థానం నుంచి పక్కకు తప్పుకుంది. దాన్ని సరి చేసేందుకు చేసిన శస్త్ర చికిత్సలో వైఫల్యం ఎదురైంది. అంతే కాకుండా ఆపరేషన్? తర్వాత వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సేవా లోపమేనని హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-3 తేల్చి చెప్పింది. రెండుసార్లు శస్త్రచికిత్స చేశారంటే మొదటిది విఫలమైనట్లేనని, అందుకు బాధితుడికి రూ.20 లక్షల పరిహారం, రూ.25 వేలు ఖర్చుల కింద చెల్లించాలంటూ జర్మన్‌టెన్ హాస్పిటల్స్, డాక్టర్ మీర్ జవాద్ జార్‌ఖాన్‌కు ఆదేశించింది.పరిహారం ఇవ్వాలంటూ ఫిర్యాదు దాఖలు : తన శాశ్వత అంగవైకల్యానికి శస్త్రచికిత్స చేసిన వైద్యుల నిర్లక్ష్యమే కారణమని సికింద్రాబాద్‌కు చెందిన పోతన సూర్యనారాయణ జిల్లా వినియోగదారుల కమిషన్‌లో ఫిర్యాదు దాఖలు చేశారు. తనకు కలిగిన మానసిక, శారీరక బాధలకు పరిహారం ఇప్పించాలంటూ కోర్టును కోరాడు. దీనిపై కమిషన్ విచారణ చేపట్టగా పిటిషనర్ తరఫు న్యాయవాది వి.గౌరీశంకర్‌రావు తన వాదనలు వినిపించారు.చేతితో సరిదిద్దే ప్రయత్నం : 2021 సెప్టెంబరు 27న జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితుడు భుజం ఎముక పక్కకు తప్పుకోవడంతో అదే రోజు జర్మన్‌టెన్ హాస్పిటల్స్‌లో చేరారని చెప్పారు. ఆసుపత్రి సిబ్బంది ఆయనకు ఆపరేషన్ చేసి అక్టోబరు 2న డిశ్చార్జి చేశారని న్యాయవాది అన్నారు. ఆపైన పలుమార్లు పరీక్ష కోసం వెళ్లినా జూనియర్ డాక్టర్ పరిశీలించారని చెప్పారు. శస్త్రచికిత్స విఫలమవడంతో తిరిగి ఆసుపత్రిలో చేరితే అక్కడి సిబ్బంది పిటిషనర్‌కు మత్తుమందు ఇచ్చి ఆపరేషన్ చేయకుండానే చేతితో సరిదిద్దాలని ప్రయత్నం చేశారని అన్నారు.ఫిజియోథెరపీ సరిగ్గా చేయకపోవడంతో సమస్య : తొలిసారి ఎందుకు విఫలమైందని పిటిషనర్ ప్రశ్నించగా ఆ రోజు 20 ఆపరేషన్‌లు ఉండటంతో జూనియర్ శస్త్రచికిత్స చేసినట్లు డాక్టర్ మీర్ జవాద్ జార్‌ఖాన్ చెప్పారని తెలిపారు. తర్వాత ఇతర చోట్ల రెండో అభిప్రాయం తీసుకుని తిరిగి మరో ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నట్లు పిటిషనర్ తెలిపారు. హాస్పిటల్స్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఫిజియోథెరపీ సక్రమంగా చేయకపోవడంతో సమస్య ఎదురైందని, జూనియర్ ఆపరేషన్ చేశారు అనే విషయం అవాస్తమని తెలిపారు. ఆ రోజు రికార్డులో ఏడు ఆపరేషన్‌లు మాత్రమే జరిగినట్లు ఉందని తెలిపారు.ఇది పూర్తిగా సేవాలోపమే : ఇరుపక్షాల వాదనలను విన్న కమిషన్ ఆపరేషన్ తర్వాత పరీక్షలలో ప్రిస్క్రిప్షన్‌లను జూనియర్ రాసినట్లున్నాయని, అందులో ఎక్కడా ఫిజియోథెరపీ సలహా ఇచ్చినట్లు ఆధారాలు సమర్పించలేదన్నారు. రెండోసారి శస్త్రచికిత్స జరిగిందంటే మొదటిసారి విఫలమైనట్లేనని, శస్త్రచికిత్స తర్వాత అవసరమైన జాగ్రత్తలు తీసుకోకపోవడం ఆసుపత్రి నిర్లక్ష్యమేనని, ఇది సేవాలోపమేనని తేల్చి పరిహారం చెల్లించాలంటూ తీర్పు వెలువరించింది.గతంలోనూ ఇటువంటి తీర్పు : ఇది ఇలా ఉండగి గతంలోనూ ఊబకాయం, శరీరంలో ఉన్న అధిక కొవ్వు తగ్గిస్తామంటూ పలు క్లినిక్‌లు అమాయకులను మోసం చేస్తున్నాయని, ఈ తరహా చికిత్స అందించే క్లినిక్‌లు నిబంధనల మేరకు నడుస్తున్నాయా లేదో నివేదిక అందించాలని హైదరాబాద్ డీఎంహెచ్‌ఓ, వైద్య విధాన పరిషత్ డైరెక్టర్‌ను రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఆదేశించింది. ఇరువైపుల వాదనలు విన్న రాష్ట్ర వినియోగదారుల కమిషన్ కలర్స్ హెల్త్‌కేర్ సమర్పించిన అనుమతి పత్రాలు కేంద్ర ఆరోగ్య శాఖ నిబంధనల ప్రకారం చెల్లవని తేల్చి చెప్పింది. నిపుణులైన వైద్యులు, సరైన అనుమతి పత్రాలు లేకుండా ఊబకాయం లాంటి కఠినమైన చికిత్సలను ఎలా అందిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు కలర్స్ హెల్త్ కేర్ దాఖలు చేసిన అప్పీలును రాష్ట్ర వినియోగదారుల కమిషన్ కొట్టేసింది.

# ఇన్వెస్ట్‌మెంట్ డబుల్ చేస్తామంటే నమ్మకండి - హైదరాబాద్ సైబర్ సెల్ అలర్ట్



**హైదరాబాద్:** సోషల్ మీడియా, వాట్సప్, టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా ఆన్‌లైన్ ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లు గణనీయంగా పెరుగుతున్నాయి. క్రిప్టో కరెన్సీ, ఫారెక్స్, స్టాక్ మార్కెట్? ట్రేడింగ్‌లో అత్యధిక లేదా గ్యారంటీ లాభాల పేరు చెప్పి సైబర్ నేరగాళ్లు అమాయకులను చూసి టోకరా వేస్తున్నారు. బాధితులను ఆకర్షించి, వెబ్‌సైట్లు, ట్రేడింగ్ డాష్‌బోర్డులు, యాప్స్ ద్వారా నకిలీ లాభాలు చూపిస్తూ మరిన్ని పెట్టుబడులు పెట్టాలని జనాలను ప్రలోభపెడుతున్నారు. ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ పోలీస్ సైబర్ క్రైమ్ టీం పౌరులకు పలు సూచనలు చేసింది.మోసపోయి ఐపీఎస్? ఆత్మహత్య : పంజాబ్ కేడర్‌కు చెందిన మాజీ ఐపీఎస్ అధికారి, రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అమర్ సింగ్ చాహల్ ఇలానే వాట్సప్ ఆధారిత పెట్టుబడి పెట్టి మోసానికి గురై సుమారు ఏకంగా ?8.10 కోట్లు పోగొట్టుకున్నారని సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపడం ఆశ్చర్యం కలిగిస్తోంది. 2 నెలల పాటు మోసగాళ్ల వలకు చిక్కి స్నేహితులు, బంధువుల వద్ద సుమారు రూ.7.5 కోట్ల మేర అప్పుగా ఆయన తీసుకున్నారని తెలిపారు. తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికిలోనై చివరకు ఆత్మహత్యకు పాల్పడ్డట్లు పేర్కొన్నారు. సైబర్ పెట్టుబడి మోసాల వల్ల కలిగే భయంకర పరిణామాలను ఈ ఉదంతం ఎంతలా తెలియజేస్తుందో ఊహించుకోండి అని పేర్కొన్నారు. ప్రజలు నిర్దారణ కాని పెట్టుబడి ప్లాట్‌ఫారాలకు వీలైనంత దూరంగా ఉండాలని, ఆన్‌లైన్‌లో లాభాలను చూపించే ప్రకటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని హైదరాబాద్ సిటీ సైబర్‌క్రైమ్ పోలీసులు తెలిపారు.మోసాలు ఇలా చేస్తున్నారు..ఫేస్‌బుక్, వాట్సప్, టెలిగ్రామ్?లో తెలియని వ్యక్తి నుంచి ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌గా నటిస్తూ సందేశం వస్తుంది. తొలుత నమ్మకం కలిగించి, ఆపై త్వరగా లాభాలు వచ్చే ట్రేడింగ్ అవకాశాలను వేగంగా పరిచయం చేస్తాడు. ఆరంభంలో తక్కువ మొత్తంలో ఇన్వెస్ట్ పెట్టాలని చెబుతాడు. వాట్సప్‌లో నిరంతరం మార్గదర్శనం చేస్తూ నిజమైన ట్రేడింగ్ జరుగుతున్నట్లుగానే భ్రమను కలిగిస్తారు.పెట్టుబడి తర్వాత బాధితుడికి మోసపూరితంగా రూపొందించిన ఓ ప్లాట్‌ఫామ్‌లో నకిలీ లాభాలను చూపిస్తారు. అవి నిజమైన లాభాలేనని బాధితుడు నమ్మేలా చేస్తారు.బాధితుడు ఒకవేళ డబ్బు విత్‌డ్రా చేయాలనగానే ట్యాక్స్, కరెన్సీ కన్వర్షన్, విత్‌డ్రాయల్ ఫీజులు, కంప్లయెన్స్ ఛార్జీల వంటి పేర్లతో కొన్ని చెల్లింపులను అడుగుతారు. ఇలా చెల్లించిన ప్రతిసారి కొత్త కారణం చెప్పి మరిన్ని డబ్బులు డిమాండ్ చేసి వసూలు చేస్తారు.బాధితుడు సందేహించగానే లీగల్ యాక్షన్ తీసుకుంటామని, లేదా వాలెట్ ఫ్రీజ్ అవుతుందని దారుణంగా భయపెడతారు. బాధితుడు మరింత చెల్లిస్తూనే ఉంటాడే తప్ప డబ్బులు మాత్రం విత్‌డ్రా ఎప్పటికీ జరగదు. అప్పటికి గానీ అది సైబర్ మోసమని బాధితులు తెలుసుకోలేక మోసపోతున్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా

- త్వరలోనే నూతన కమిటీల నియామకం
- కార్పొరేషన్ ను నాలుగు జోన్లుగా విభజన ..
- ఒక్కో జోనుకు స్వాతంత్ర సమరయోధుని పేరుతో వినూత్న ఆలోచన పదేళ్ల కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం...
- డిసెంబర్ 28 కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున అన్ని డివిజన్ల లో పెద్ద ఎత్తున పథకావిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, వైద్యుల అంజన్ కుమార్








**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన నేడు డిసిసి కార్యాలయంలో కార్పొరేషన్ స్థాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కరీంనగర్ కార్పొరేషన్ నూతన కమిటీ నియామకంలో భాగంగా కార్పొరేషన్ ప్రాంతాన్ని నాలుగు జోన్లుగా విభజించడంతో పాటు ఒక్కో జోనుకు ఒక స్వాతంత్ర సమరయోధుని పేరు పెట్టడం జరుగుతుందని, గతంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చురుకుగా పనిచేసిన వారిని గుర్తించి వారిని కొనసాగించడం లేదా నూతన కమిటీలో స్థానం కల్పించే విషయంలో నూతన కమిటీలో భాగంగా ప్రతి 11 డివిజన్లకు ఒక కార్యదర్శి, ఒక ఉపాధ్యక్షుడిని నియమించడం జరుగుతుందని తెలిపారు. దీనిపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకునే కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో నూతన జిల్లా కమిటీ నియామక ప్రక్రియలో జిల్లాకు విచ్చేసిన ప్రతినిధులుగా నియమితులైన నమిండ్ల శ్రీనివాస్, గుత్తా అమిత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచనలతో త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు, కార్యకర్తలు అభద్రతాభావానికి లోను కావద్దని, నూతన కమిటీ విధివిధానాలు త్వరలోనే తెలియజేస్తామన్నారు. సమష్టి కృషితో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు తెలిపారు. వచ్చే డిసెంబర్ 28 కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని వైద్యుల అంజన్ కుమార్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నాం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- గ్రీన్ ఎనర్జీ రంగం వైపు సింగరేణి విస్తరణకు చర్యలు
- ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలి
- సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జి.ఎం కార్యాలయ భవనాన్ని ప్రారంభించి, జె వి ఆర్ ఓపెన్ కాస్ట్ మైన్ ను పరిశీలించిన డిప్యూటీ సీఎం





**చర్చ, సత్తుపల్లి:** ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జి.ఎం. కార్యాలయ భవనాన్ని సింగరేణి సంస్థ సి.ఎం.డి. కృష్ణ భాస్కర్, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 137వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్మికుల మధ్య జరుపుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జీఎం కార్యాలయం విశాలంగా నిర్మించుకొని నేడు ప్రారంభించామని అన్నారు. సింగరేణి సంస్థ నేడు 45 వేల శాశ్వత ఉద్యోగులు, 40 వేల కాంట్రాక్టు ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేస్తూ ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు సింగరేణి సంస్థ కృషి చేస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న విద్యుత్ కేంద్రాలు బొగ్గు వాడుకోవడం కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా మనం సరఫరా చేస్తున్నామని, విద్యుత్ ఉత్పత్తికే కాకుండా వ్యాపార అవసరాలకు కూడా మనం బొగ్గును సరఫరా చేస్తున్నామని అన్నారు. బొగ్గు ఉత్పత్తి కంపెనీలు గతంలో ప్రభుత్వ పరంగానే ఉండేవని, కాలక్రమేణ వచ్చిన మార్పులతో ప్రైవేట్ సంస్థలకు కూడా కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. బొగ్గు మైన్స్ ఆక్షన్ లో ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటున్నాయని, విదేశాల నుంచి కూడా బొగ్గు దిగుమతి చేసుకునే అవకాశం ఉన్నందున పెరిగిన పోటీలో సింగరేణి కాలరీస్ కూడా తట్టుకొని నిలబడాలని అన్నారు. నాణ్యమైన బొగ్గును మార్కెట్ ధరకు సరఫరా చేయాలని, పోటీని తట్టుకొనేలా సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి నాణ్యత పెంచుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సింగరేణి సంస్థకు మైనింగ్ లో ఉన్న ప్రావీణ్యం మరెవరికి ఉండదని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బొగ్గు తవ్వకాల్లకే పరిమితం కాకుండా సింగరేణి సంస్థ మరిన్ని రంగాలలో రాణించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలని ప్రభుత్వం పాలసీలు రూపొందిస్తున్నామని అన్నారు. ప్రపంచీకరణలో వస్తున్న మార్పులను సింగరేణి కాలరీస్ సంస్థ అందిపుచ్చుకోవాలని, రేర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలని అన్నారు. గ్లోబల్ స్థాయికి ఎదగాలని, ప్రపంచ వ్యాప్తంగా సింగరేణి జెండా ఎగరాలని డిప్యూటీ సీఎం అన్నారు. సింగరేణి విస్తరణ ప్రపంచ వ్యాప్తంగా జరిగేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు బ్లాకులపై కేంద్ర ప్రభుత్వం ఆక్షన్ విధిస్తే బయట ఎవరి చేతిలోకి పోకుండా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేస్తున్నామని అన్నారు.గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా సింగరేణి అడుగు పెట్టిందని, ప్రయోగాత్మకంగా ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ కూడా నిర్మిస్తామని, రాజస్థాన్ ప్రభుత్వంతో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సింగరేణి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు డిప్యూటీ సీఎం తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ, సత్తుపల్లి ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను సింగరేణి సంస్థ సిఎస్ఆర్ క్రింద చేపడుతుందని, నాణ్యమైన బొగ్గు అధిక దిగుబడినిచ్చే సత్తుపల్లి ప్రాంతం నుంచి వస్తుందని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన కిష్టారం, వెంగళరావు నగర్, ఎన్టీఆర్ కాలనీ తీవ్ర కాలుష్యంతో ప్రజలు శ్వాస కోశ ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ ఇండ్లు కోల్పోయిన 40కుటుంబాలకు నూతన ఇల్లు నిర్మించాలని, మరో 200 ఇండ్లు నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. కిష్టారం గ్రామ ప్రజలకు ఆర్%ఆర్ ప్యాకేజీ అందించి మరో చోటుకు తరలించాలని అన్నారు. అంతకుముందు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని డిప్యూటీ సీఎం కేక్ కట్ చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం జెవిఆర్ ఓపెన్ కాస్ట్ మైన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, సింగరేణి అధికారులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు..

# కార్పెంటర్ చేతి వృత్తిపట్ల నిర్లక్ష్య ధోరణి



**చర్చ:- హుస్నాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్పెంటర్ చేతి వృత్తి పట్ల నిర్లక్ష్య ధోరణి చూపిస్తుంది . అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ సంఘం.సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎర్గోజు సుదర్శనా చారి మాట్లాడుతూ రెడీమేడ్ దర్వాజలు ,కిటికీలు, గుమ్మాలకు తలుపులు రెడీమేడ్ వస్తువులను అమ్మడం వలన అటవీ శాఖ ఫారెస్ట్ ఆంక్షలు లేకుండా రెడీమేడ్ వస్తువులను ప్రభుత్వం మే ప్రోత్సహిస్తున్నట్లు గానే కనబడుతు ంది. రెడీ మేడ్ వస్తువులు తయారు వలన కార్పెంటర్ వృత్తి ఉపాధిని కోల్పోతున్నారని ఇతర రాష్ట్రాల యూపీ, రాజస్తాన్ ప్రాంతాల నుండి వచ్చిన వారికి బిల్డర్స్ ప్రోత్సాహం కల్పిస్తూన్నా రని స్థానికేతర వారికి అవకాశాలు కల్పించడం వలన గ్రామాల లోని స్థానికులకు అవకాశాలు రాక మరియు జిల్లా,మండల స్థాయిలో ఉన్న ప్లైవుడ్ షాపులు, సామీల్ మరియు టింబర్ డిపోల లోనే కలప(కర్ర)ను మాత్రమే అమ్ముకుండా రెడీమేడ్ వస్తువులను తయారు చేయడమే గాక కష్టమర్ ఇంటికి వెళ్లి ఫిట్టింగ్ చేస్తూన్నారని, గ్రామాలలో కార్పెంటర్ వృత్తి పని చేస్తున్నా వారిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేసి సమస్యలను పరిష్కారం చూపాలని కార్పెంటర్ వృత్తి ఉపాధి,జీవనోపాధి గడవడం కష్టమవుతుంది . అలాగే ఎలక్షన్లలో ప్రకటించిన విధంగా 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ మంజూరు చేయాలని ఇప్పటికే కాలాతీతమైంది. కార్పెంటర్ వృత్తి వారికి ఆరోగ్య శ్రీ లో వైద్యం అందక ఇబ్బంది పడుతున్నారు.కావున కార్పెంటర్ వృత్తిదారులపై ప్రత్యేక దృష్టి పెట్టి పై సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగోజు భాస్కరా చారి, దేవోజు రాజమౌళి చారి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జెవి ఆర్ ఓపెన్ మైన్ ను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- రెండు గంటల పాటు మైన్ లోపల విస్తృతంగా సమీక్ష








**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణ శివారు లోని జలగం వెంగళ రావు సింగరేణి జెవి ఆర్ ఓపెన్ మైన్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులతో కలిసి పరిశీలించారు. మొదట వ్యూ పాయింట్ నుంచి మైన్ పరిశీలించిన డిప్యూటీ సీఎం తదుపరి మైన్ లోపలికి వెళ్లారు. ఓపెన్ మైన్ ను ఎలా ప్రారంభిస్తారు, ఎన్ని పొరలు ఉన్నాయి, మైన్ లో బొగ్గు ఎలా తీస్తారు, ఏ రకమైన బొగ్గు ప్రస్తుతం ఇక్కడ లభిస్తుంది, తీసిన బొగ్గును ఎలా బయటికి పంపిస్తారు, 24 గంటల పాటు మైన్ పనిచేస్తున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా కి సంబంధించి సౌకర్యాలు ఎలా ఉన్నాయి తదితర విషయాలను డిప్యూటీ సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం వాహనాలు ఎన్ని వినియోగిస్తున్నారు, శాశ్వత సిబ్బంది, కాంట్రాక్టు సిబ్బంది ఎంతోమంది ఉన్నారు వారి వేతనాల చెల్లింపు ఏ లెక్కల్లో చేస్తారు అనే విషయాలను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మైన్ లో ఉత్పత్తి అవుతున్న బొగ్గుకు మార్కెట్లో ఏ ధర పలుకుతుంది, బొగ్గు తీసే క్రమంలో రవాణా నేపథ్యంలో ఎలాంటి రక్షణ చర్యలు చేపడుతున్నారు వంటి విషయాలు అడిగి తెలుసుకున్నారు. మైన్ నుంచి బయటికి వచ్చిన తర్వాత నేరుగా కోల్ డిస్పాచ్ సెంటర్ కు వెళ్లి అక్కడి నుంచి బొగ్గు ఎలా బయటికి వెళ్తుంది ఏ ఏ ప్రాంతాలకు వెళ్తుంది తదితర వివరా లను డిప్యూటీ సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నా రు. డిప్యూటీ సీఎం వెంట ఎమ్మెల్యే కట్ట రాగమయి, సిఎండి కృష్ణ భాస్కర్, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ తదితరులు పాల్గొన్నారు,.

# గ్రేటర్ ఎన్నికలకు సర్కార్ సన్నద్ధం ఏ క్షణమైనా




**హైదరాబాద్, డిసెంబర్ 23:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను (జీహెచ్ఎంసీ) మూడు కార్పొరేషన్లుగా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. 150 డివిజన్లతో ఒక కార్పొరేషన్ చేయడంతో పాటు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లతో మరో రెండు కార్పొరేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత బల్దియా పాలక మండలి గడువు ఫిబ్రవరి 10తో ముగియ నుంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరిలో గ్రేటర్ ఎన్నికలకు వెళ్లే యోచనలో సర్కార్ ఉన్నట్లు సమాచారం. ఫిబ్రవరి 10 తర్వాత ఏ క్షణమైనా గ్రేటర్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే జీహెచ్ఎంసీ విస్తరణ, వార్డుల డీలిమిటేషన్‌కు అడ్డంకులు తొలగిపోయాయి. వార్డుల విభజనపై దాఖలైన 80కి పైగా పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. వార్డుల డీలిమిటేషన్‌పై జోక్యం చేసుకోమంటూ న్యాయస్థానం వాఖ్యానించింది. దీంతో డీలిమిటేషన్ ప్రక్రియకు మార్గం సుగమమైందని చెప్పుకోవచ్చు. ఇక జీహెచ్ఎంసీ విస్తరణ, వార్డుల డీలిమిటేషన్‌పై అధికారులకు 10 వేలకు పైగా అభ్యంతరాలు అందినట్లు సమాచారం.అభ్యం తరాలను పరిశీలించిన అధికారులు దాదాపు 40 వార్డుల పేర్ల మార్పు, 10 వార్డుల సరిహద్దులను మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వార్డుల డీలిమిటేషన్‌పై (బుధవారం) ఫైనల్ నోటిఫికే షన్‌ను సర్కార్ ఇవ్వనున్నట్లు సమాచారం. మరోవైపు వార్డుల డీలిమిటేషన్ నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో స్థానికంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇక గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించడం, ఫిబ్రవరిలోనే ఎన్నికల నిర్వహణ అంశాలు నగర రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి.

# సీఐడీ ముందుకు మళ్లీ మంచు లక్ష్మీ



**హైదరాబాద్, డిసెంబర్ 23:** బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో సీఐడీ ముందు మంచు లక్ష్మి మరోసారి హాజరయ్యారు. మంగళవారం సీఐడీ అధికారుల ఎదుట ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు అధికారులు పలు ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. మరోవైపు ఇదే వ్యవహారంలో ఇప్పటికే ఈడీ అధికారుల ఎదుట ఆమె హాజరయ్యారు. ఈ కేసులో ఇప్పటికే ఈడీ ఎదుట ప్రముఖ నటులు ప్రకాశ్ రాజ్, రానా, విజయ్ దేవరకొండ సైతం సంగతి తెలిసిందే.ఇక ఇదే కేసులో హీరోయిన్ నిధి అగర్వాల్, యాంకర్ శ్రీముఖి, నటి అమృత చౌదరి కూడా సీబీఐ అధికారుల విచారణకు గతంలో హాజరై వివరణ ఇచ్చిన విషయం విదితమే. ఈ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కోసం జరిగిన లావాదేవీలపై గతంలోనే అధికారులు ప్రశ్నించారు. ఈ విచారణలో బెట్టింగ్ యాప్స్‌కు ఎందుకు ప్రమోట్ చేశారు. అందుకు ఎంతెంత తీసుకున్నారు. యాప్ నిర్వాహకులతో చేసుకున్న ఒప్పందాలపై వీరి నుంచి అధికారులు ఆరా తీసినట్లు తెలుస్తోంది

# కేసీఆర్ చేసుకున్న ఒప్పందమే తెలంగాణకు మరణశాసనం



**హైదరాబాద్, డిసెంబర్ 23:** కృష్ణా నీటి పంపకాల విషయంలో నాడు కేసీఆర్ చేసుకున్న 299 టీఎంసీల అగ్రిమెంటే తెలంగాణకు మరణ శాసనంగా మారిందని కేంద్ర జలశక్తి మాజీ సలహాదారు, మహారాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెదిరే శ్రీరామ్ అన్నారు. కృష్ణా జలాలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కామెంట్స్ చేసిన నేపథ్యంలో శ్రీరామ్ స్పందించారు. కృష్ణా నదీ జలాల పంపకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గతంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో 811 టీఎంసీలల కేసీఆర్ 299 టీఎంసీలకు మాత్రమే అగ్రిమెంట్ చేసుకున్నారని శ్రీరామ్ గుర్తు చేశారు. 299 టీఎంసీ లకు అగ్రిమెంట్ చేసుకోవడం వెనక ఉన్న ప్రయోజనాలు ఏంటో కేసీఆర్‌కే తెలియాలన్నారు. నాడు కేసీఆర్ చేసుకున్న 299 టీఎంసీల అగ్రిమెంట్.. నేడు తెలంగాణకు మరణ శాసనంగా మారిందన్నారు. కేసీఆర్ విధనాలే కృష్ణా వాటర్‌లో పాలమూరుకు అన్యాయం జరగడానికి కారణమయ్యాయని చెప్పారు.కృష్ణా నీటి పంపకాలపై కేసీఆర్ చేసుకున్న ఒప్పందం తెలంగాణకు పెను శాపంగా మారిందని శ్రీరామ్ ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును దృష్టిలో పెట్టుకొని 299 టీఎంసీల నీటికి కేసీఆర్ అగ్రిమెంట్ చేసుకున్నారా? అని శ్రీరామ్ ప్రశ్నించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్లానింగ్ ఉన్నప్పుడు.. కేసీఆర్ నాడు ఏ విధంగా 299 టీఎంసీలకు అగ్రిమెంట్ చేసుకున్నారని నిలదీశారాయన. 299 టీఎంసీల నీటిని తెచ్చుకున్నప్పటికీ పూర్తి స్థాయిలో వాటర్‌ను ఉపయోగించుకోవడంలో కేసీఆర్ విఫలం అయ్యారని విమర్శించారు.ఎన్నికల సమయంలో కేసీఆర్ హడావుడి చేయడం తప్పితే.. ఏ ఒక్క ఎకరానికి కూడా నీరు చేరలేదని శ్రీరామ్ విమర్శించారు. 1050 టీఎంసీల నీటిని ఫ్రైస్‌గా రెండు తెలుగు రాష్ట్రాలకు నీటిని కేటాయింపు చేయాలని కేంద్రప్రభుత్వం నూతనంగా ట్రిబ్యునల్ వేసిందని.. రెండు రాష్ట్రాల నీటి కేటాయింపులపై కొత్తగా ట్రిబ్యునల్ వేయడం కేంద్ర ప్రభుత్వ గొప్పతనం అని పేర్కొన్నారు. ఆ ట్రిబ్యునల్‌లో ప్రణాళిక బద్ధంగా అడ్వకెట్లను పెట్టుకొని వాదించుకుంటే 650 టీఎంసీలకు పైగా తెలంగాణకు నీటి వాటా వచ్చే అవకాశం ఉందన్నారు శ్రీరామ్.

# దేశానికి గర్వకారణం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు



**హైదరాబాద్, డిసెంబర్ 23:** నవభారత నిర్మాత, తెలంగాణ ముద్దుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు భారతదేశానికి గర్వకారణమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేస్తూ.. ఆయన ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు చరిత్రాత్మకమని అభివర్ణించారు. మంగళవారం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి. ఈ సందర్భంగా ఆయనకు కేటీఆర్ ఘనంగా నివాళులర్పించారు. దేశానికి మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చేసిన సేవలను మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత.. పీవీ నరసింహారావును బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని ఆయన గుర్తు చేసుకున్నారు. అలాగే పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను సైతం కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని చెప్పారు. నెక్లెస్ రోడ్డుతోపాటు వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ నరసింహారావు పేరు పెట్టిందని.. వారి విగ్రహాన్ని సైతం ఏర్పాటు చేసిందని కేటీఆర్ వివరించారు.అంతేకాదు పీవీ నరసింహారావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానాన్ని సైతం పంపిందన్నారు. పీవీ నరసింహారావు కుమార్తె వాణిదేవిని ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ స్పందించారు.

# వాజ్‌పేయి జీవితం స్ఫూర్తిదాయకం: వెంకయ్య నాయుడు



**హైదరాబాద్, డిసెంబర్ 23:** మాజీ ప్రధాని, దివంగత నాయకుడు, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయ్ జీవితం తెరిచిన పుస్తకం అని.. ప్రతి పేజీ స్ఫూర్తి దాయకం అని పేర్కొన్నారు భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధన కోసం వాజ్‌పేయ్ నిరంతరం కృషి చేశారని చెప్పారు. కేంద్ర సాంస్కృతిక శాఖ, త్రినేత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణగూడ కేశవ్ మెమోరియల్ కళాశాలలో భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఇతర నాయకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అటల్ బిహారీ వాజపేయి జీవితం గురించి, ఆయన పరిపాలనా దక్షత గురించి వెంకయ్య నాయుడు కీలక ప్రసంగం చేశారు. బీజేపీకి బలమైన పునాది వేసిన వ్యక్తుల్లో వాజ్‌పేయి ముందు వరుసలో ఉంటారని కీర్తించారు. వాజ్‌పేయిని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ శిష్యుడిగా ఎంచుకున్నారని చెప్పారు. వాజ్‌పేయి పాలన అంటే సుపరిపాలన అని.. యువతకు వాజ్‌పేయ్ ఆదర్శనం అన్నారు వెంకయ్య. తాను పదవి విరమణ మాత్రమే చేశానని.. పెదవి విరమణ చేయలేదన్నారు. వాజ్‌పేయి చూపిన మార్గంలో నడుస్తున్నామా? లేదా? అనేది ప్రతీ కార్యకర్త ఆలోచించుకోవాలని సూచించారాయన. నైతిక పాలన, సామాజిక బాధ్యత, రాజ్యాంగం పట్ల అంకిత భావంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకుని తిరిగితే అంకిత భావంతో పని చేసినట్లు కాదన్నారు. రాజకీయ నాయకులకు తప్పుడు భాష మాట్లాడటం అలవాటు అయిపోయిందంటూ ప్రస్తుత నాయకుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు వెంకయ్య నాయుడు. రాజకీయ నాయకులు శత్రువులు కాదని.. కేవలం ప్రత్యర్థులు మాత్రమేనని చెప్పారు.భారత్‌ను శక్తివంతమైన దేశంగా ప్రపంచం ముందు నిలబెట్టిన వ్యక్తి వాజ్‌పేయ్ అని చెప్పారు. 'నా వల్లే చదువుకుంటున్నారు.. నా వల్లే యుద్ధాలు ఆగిపోతున్నాయని ట్రంప్ చెప్పుకోవడం ఏమాత్రం సరైనది కాదు.' అని వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు. 'ప్రస్తుత సమాజంలో వ్యక్తులు స్వార్థం కోసం పని చేస్తున్నారు.. వాజ్‌పేయి శాంతిని ప్రేమించే వారు.. దేశ రక్షణ విషయంలో కఠినంగా ఉండేవారు. పీవీ సంస్కరణలు తీసుకువస్తే.. ఆ సంస్కరణలను ఆచరణలోకి తెచ్చిన వ్యక్తి వాజ్‌పేయి. ఆయనను ప్రత్యర్థులు కూడా అజాత శత్రువు అని పిలిచే వారు. గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో వేయించింది వాజ్‌పేయి.' అని చెప్పారు వెంకయ్య.

# తెలంగాణలో భారీ అగ్నిప్రమాదం



**హైదరాబాద్, డిసెంబరు 23 :** ఉప్పల్‌లో (మంగళవారం) భారీ అగ్నిప్రమాదం సంభవించింది. లిమ్రా ఫర్నిచర్ అండ్ సోఫా వర్క్‌షాప్‌లో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. వెల్డింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఏర్పడిన స్పార్క్ ఫోమ్‌ను తాకడంతో ఒక్కసారిగా మంటలు వచ్చాయి.వర్క్‌షాప్‌లో ఫర్నిచర్ తయారీకి సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వెలువడిన స్పార్క్ ఫోమ్ కలపను తాకడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఫర్నిచర్ వర్క్‌షాప్‌లో అధికంగా ఉండే ఫోమ్, ప్లైవుడ్, కెమికల్ కోటింగ్ పదార్థాలతో మంటలు మరింత వేగంగా వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాద తీవ్రతతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్లలో నివసించే ప్రజలు ప్రాణ భయంతో భయటకు పరుగులు తీశారు. పొగ ఎక్కువగా వ్యాపించడంతో శ్వాస తీసుకోవడంలో స్థానికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి.కొందరు పిల్లలు, వృద్ధులు భయంతో అరుస్తూ బయటకు రావడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

# ఆ ఛార్జీలు రద్దు చేయాలి టీజీఈఆర్సీకి నీటిపారుదల శాఖ లేఖ




**హైదరాబాద్, డిసెంబరు 23 :** తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు (మంగళవారం) టీజీఈఆర్సీ కి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌కు డిమాండ్ ఛార్జీలు రద్దు చేయాలం టూ ప్రతిపాదన చేశారు. యూనిట్‌కు రూ. 6.30 విద్యుత్ టారిఫ్ లకు అధికమని ప్రభుత్వ విభాగం అభిప్రాయం వ్యక్తం చేసిందని వివరించారు.లు మాన్సూన్‌లో కేవలం 45 నుంచి 60 రోజులు మాత్రమే పనిచేస్తాయని తెలిపారు. మిగిలిన 10 నెలలు పంపింగ్ స్టేషన్లు దాదాపు ఐడిల్‌లోనే ఉంటాయని చెప్పుకొచ్చారు. మాన్సూన్ సమయంలో గ్రిడ్‌పై విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుందని స్పష్టం చేశారు. హైడ్రో పవర్ అందుబాటులో ఉన్న సమయంలోనే లు నడపాలని సూచించారు.ల వల్ల రైతుల పంపుసెట్లు భారీగా ఆఫ్ అవుతాయనే అంచనా వేశామని అన్నారు. వ్యవసాయ విద్యుత్ వినియోగంలో 25 నుంచి 40 శాతం తగ్గుదల అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఇచ్చే టారిఫ్‌నే లకు వర్తింపజేయాలనే డిమాండ్ ఉందని అన్నారు. గ్రిడ్ స్థిరత్వానికి లు కీలకంగా మారతాయని నివేదికలో ఉందని తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు పేర్కొన్నారు.

# మహిళా క్రికెటర్ల మ్యాచ్ ఫీజులు భారీగా పెంపు




దేశవాళీ క్రికెట్‌లో మహిళా క్రికెటర్లకు బీసీసీఐ గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా క్రికెటర్లు, మ్యాచ్ అధికారుల ఫీజులను రెట్టింపుకన్నా ఎక్కువగా పెంచింది. దీంతో క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్న అమ్మాయిల ఆర్థిక భద్రత మరింత బలపడనుంది. ఇటీవల భారత్ తొలిసారిగా మహిళల వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకోవడం చారిత్రక ఘట్టంగా నిలిచిన నేపథ్యంలో కీలక నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకుంది. ఈ పెంపుదలను బోర్డు అపెక్స్ కౌన్సిల్ అధికారికంగా ఆమోదం తెలిపింది. సవరించిన చెల్లింపు విధానం ప్రకారం మహిళల దేశవాళీ టోర్నీల్లో పాల్గొనే ఆటగాళ్లకు భారీగా ఫీజులు పెరిగాయి. సీనియర్ మహిళల దేశవాళీ వన్డే టోర్నమెంట్‌తో పాటు బహుళ రోజుల టోర్నీల్లో తుది జట్టులో చోటు దక్కించుకున్న ప్లేయర్లకు రోజుకు రూ.50 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇప్పటివరకు ఈ ఫీజు కేవలం రూ.20 వేలు మాత్రమే ఉండేది. ఇక రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు అందించనున్నారు. అంటే గతంతో పోలిస్తే రెట్టింపుకు పైగా పెరుగుదల నమోదైంది. అలాగే జాతీయ స్థాయి మహిళల టీ20 టోర్నీల్లోనూ ఫీజులు గణనీయంగా పెరిగాయి. ఈ టోర్నీల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లిస్తారు. రిజర్వ్‌లకు రోజుకు రూ.12,500 ఇవ్వనున్నారు. ఈ విధంగా అన్ని ఫార్మాట్లలో ఆడే అగ్రశ్రేణి మహిళా క్రికెటర్లు ఒక సీజన్‌లో రూ.12 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇది మహిళా క్రికెటర్లకు పెద్ద ఊరటగా మారనుంది.యువ క్రికెటర్లను కూడా బీసీసీఐ మర్చిపోలేదు. అండర్-23, అండర్-19 విభాగాల్లో ఆడే మహిళా క్రికెటర్లకు కూడా మ్యాచ్ ఫీజులు పెంచింది. ఈ విభాగాల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లించనున్నారు. రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.12,500 అందిస్తారు. చిన్న వయసులోనే క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుంటున్న అమ్మాయిలకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.మరోవైపు దేశవాళీ క్రికెట్‌లో కీలక పాత్ర పోషించే మ్యాచ్ అధికారుల ఆదాయాన్ని కూడా బీసీసీఐ పెంచింది. అంపైర్లు, రిఫరీలకు రోజుకు రూ.40 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇక నాకౌట్ మ్యాచ్‌లకు అయితే మ్యాచ్ ప్రాధాన్యతను బట్టి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఫీజు ఉంటుంది. దీని ప్రకారం ఒక అంపైర్ రంజీ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌కు సుమారు రూ.1.60 లక్షలు సంపాదిస్తారు. అదే నాకౌట్ మ్యాచ్‌లకు అయితే రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆర్జించే అవకాశం ఉంటుంది.మొత్తంగా చూస్తే మహిళల క్రికెట్‌కు బీసీసీఐ పెద్ద పీట వేస్తున్నట్లు ఈ నిర్ణయం స్పష్టంగా చెబుతోంది. మ్యాచ్ ఫీజుల పెంపుతో మహిళా క్రికెటర్లకు ఆర్థిక భరోసా పెరగడమే కాకుండా, దేశవాళీ స్థాయిలో మరిన్ని యువతులు క్రికెట్ వైపు ఆకర్షితులయ్యే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు.



# చరిత్ర సృష్టించిన దీప్తి శర్మ..

మంగళవారం విడుదలైన ఐసీసీ మహిళల టీ20ఐ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఆల్ రౌండర్ దీప్తి శర్మ నంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా, బ్యాట్స్‌మెన్ వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధాన నంబర్ వన్ స్థానాన్ని కోల్పోయింది.దీప్తి శర్మ తొలిసారిగా టీ20ఐ అంతర్జాతీయ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. విశాఖపట్నంలో శ్రీలంకతో జరిగిన టీ20ఐ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం 20 పరుగులు మాత్రమే ఇచ్చి 1 వికెట్ తీసిన దీప్తి, ఆస్ట్రేలియాకు చెందిన అన్నాబెల్ సదర్లాండ్‌ను అధిగమించి టాప్ బౌలర్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా, దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐర్లాండ్‌తో జరిగిన స్వదేశీ వన్డే సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌లలో సెంచరీలు చేసిన వోల్వార్ట్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా లభించింది.ఈ ప్రదర్శనతో, వోల్వార్డ్ తన కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్‌ను సాధించింది. స్మృతి మంధానను అధిగమించి నంబర్ 1 స్థానాన్ని ఆక్రమించింది. నిజానికి, లారా వోల్వార్డ్ ఇంతకు ముందు కూడా ఈ స్థానాన్ని ఆక్రమించింది.అంతేకాకుండా, శ్రీలంకపై అజేయ అర్ధ సెంచరీ సాధించిన జెమిమా రోడ్రిగ్స్, టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఐదు స్థానాలు ఎగబాకి టాప్ 10కి చేరుకుంది, తొమ్మిదవ స్థానానికి చేరుకుంది. ఆమెతో పాటు స్మృతి మంధాన మూడవ స్థానంలో, షఫాలి వర్మ పదవ స్థానంలో ఉన్నారు. అదే సమయంలో, బౌలింగ్‌లో, అరుంధతి రెడ్డి కూడా ఐదు స్థానాలు ఎగబాకి 36వ స్థానానికి చేరుకుంది.

# విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లీ, రోహిత్..

ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీకి రంగం సిద్దమైంది. బుధవారం నుంచి ఈ టోర్నీకి తెరలేవనుంది. 15 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఈ టోర్నీ బరిలోకి దిగుతున్నారు. న్యూఢిల్లీ తరఫున విరాట్ కోహ్లీ, ముంబై తరఫున రోహిత్ ఆడనున్నారు. ఇప్పటికే ఈ ఇద్దరు ఆటగాళ్లు ఆయా జట్లతో కలిసి సన్నాహకాలు మొదలుపెట్టారు. ఈ ఇద్దరూ తమ జట్ల తరఫున తొలి రెండు మ్యాచ్‌లు ఆడనున్నారు. కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు రిషభ్ పంత్ (ఢిల్లీ కెప్టెన్), శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, అర్ష్‌దీప్ సింగ్ (పంజాబ్), మహమ్మద్ షమీ (బెంగాల్), హార్దిక్ పాండ్యా (బరోడా) వంటి స్టార్ ఆటగాళ్లు కూడా తమ రాష్ట్ర జట్ల తరఫున బరిలోకి దిగుతున్నారు. అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని సమయంలో సెంట్రల్ కాంట్రాక్ట్ ఉన్న ఆటగాళ్లు తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ తెచ్చిన కొత్త నిబంధన కారణంగా భారత ఆటగాళ్లు బరిలోకి దిగుతున్నారు. దాంతో ఈ టోర్నీకి క్రేజ్ నెలకొంది. డిసెంబర్ 24 నుంచి జనవరి 18 వరకు ఈ టోర్నీ జరగనుంది. జనవరి 12 నుంచి నాకౌట్ మ్యాచ్‌లు జరగనుండగా.. జనవరి 18న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొత్తం 38 జట్లు బరిలోకి దిగుతున్నాయి. బెంగళూరు వేదికగా ఆంధ్ర జట్టుతో ఢిల్లీ తొలి మ్యాచ్ ఆడనుంది. ఆంధ్ర జట్టుకు ఆల్‌రౌండర్‌గా నితీష్ కుమార్ రెడ్డి కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే ఈ మ్యాచ్‌కు ప్రేక్షకుల అనుమతి లేదు. ఐపీఎల్ 2025 సీజన్ విజయానంతరం చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. కనీసం 2000 నుంచి 3000 మంది అభిమానులను అయినా లోపలికి అనుమతించాలని కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ కోరగా.. రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది. క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో అభిమానులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో భద్రతా కారణాల రీత్యా అనుమతి నిరాకరించారు. ఈ మ్యాచ్ వేదికను కూడా చిన్నస్వామి నుంచి బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు తరలించారు.విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్‌తో పాటు జియో హాట్ స్టార్ వేదికగా ప్రసారం కానున్నాయి. లీగ్ దశలో అన్ని మ్యాచ్‌లకు ప్రత్యక్ష ప్రసారం లేదు. కేవలం అహ్మదాబాద్, రాజ్‌కోట్ వేదికగా జరిగే మ్యాచ్‌లు మాత్రమే ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. దాంతో కోహ్లీ, రోహిత్ మ్యాచ్‌లను చూసే అవకాశం అభిమానులకు లేకుండా పోయింది. 38 జట్లు ఉండటం.. ఒకే రోజు 19 మ్యాచ్‌లు ఒకే సమయంలో ప్రారంభం కానుండటంతో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. నాకౌట్ మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి.




# ఫిబ్రవరి 13 నుంచి టాలీవుడ్ ప్రో లీగ్..




తెలుగు సినీ, క్రీడాభిమానులకు ఇదో డబుల్ బొనాంజా న్యూస్. ఒకేసారి ఇటు సినీ అభిమానులను అటు క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించే టీపీఎల్ టాలీవుడ్ ప్రో లీగ్‌కు సర్వం సిద్ధమైంది. ప్రముఖులు పాల్గొనే ఈ టోర్నీ ఫిబ్రవరి 13 నుంచి హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనుంది. మాదాపూర్ హెచ్ఐసీసీలో ఆదివారం ఈ లీగ్ ట్రోఫీని, జెర్సీని సినీ, క్రికెట్ ప్రముఖులు ఆవిష్కరించారు. దిగ్గజ క్రికెటర్లు కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, సురేశ్ రైనాలతో పాటు సినీ నిర్మాత దిల్ రాజు, నటుడు సోనూ సూద్, సంగీత దర్శకుడు తమన్, నటి రాశీ ఖన్నా పాల్గొన్నారు. కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, దిల్ రాజు, సోనూ సూద్ కలిసి స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఆడారు.టాలీవుడ్.. క్రికెట్ పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు కపిల్‌దేవ్. హైదరాబాద్ అందమైన నగరమే కాదు, రుచికరమైన వంటకాలకు కేంద్రమని కొనియాడారు. సినీ నటులు, టెక్నీషియన్లు కలిసి క్రికెట్ లీగ్ ఆడటం మంచి పరిణామమన్నారు వీరేంద్ర సెహ్వాగ్. తెర మీద కనిపించే నటులతో పాటు తెర వెనుక ఉండి పని చేసేవారితో కలిసి టీపీఎల్ టోర్నీ జరుగుతుందన్నారు దిల్‌రాజు. ఆరు జట్లతో కూడిన ఈ ఫ్రాంచైజీ ఆధారిత లీగ్‌లో ప్రముఖ నిర్మాతలు జట్లకు యజమానులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

# సూర్యవంశీని ఎగతాళి చేసిన పాక్ ఫ్యాన్స్..

ఆసియాకప్ అండర్ 19 టోర్నీలో పాకిస్థాన్ విజేతగా నిలిచింది. గత ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్లో 191 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. అయితే ఈ మ్యాచ్ అనంతరం టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ పట్ల పాకిస్థాన్ అభిమానులు అనుచితంగా ప్రవర్తించారు. కానీ వైభవ్ సూర్యవంశీ పరిణతి కనబర్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.ఈ మ్యాచ్ అనంతరం వైభవ్ సూర్యవంశీ స్టేడియం నుంచి బయటకు వస్తున్న క్రమంలో పాకిస్థాన్ అభిమానులు గట్టిగా అరుస్తూ అతన్ని ఎగతాళి చేశారు. సాధారణంగా కుర్రాళ్లు ఇలాంటి సందర్భాల్లో భావోద్వేగానికి గురవుతారు. అభిమానులతో గొడవపడుతారు. కానీ వైభవ్ సూర్యవంశీ కనీసం వారివైపు చూడను కూడా చూడలేదు. మౌనంగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అతని చర్యను భారత అభిమానులు కొనియాడుతున్నారు.ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ బౌలర్ అలీ రజాతో వైభవ్ సూర్యవంశీ గొడవపడ్డాడు. వైభవ్ ఔటైన సమయంలో అలీ రజా నోటికి పని చెప్పగా.. వైభవ్ సూర్యవంశీ తన షూ చూపిస్తూ సైగలు చేశాడు. ఈ ఘటనపై వివాదం చెలరేగింది. ఫైనల్లో భారత్ ఓడినప్పటికీ ఈ టోర్నీ



ఆసాంతం ఆకట్టుకుంది. వైభవ్ సూర్యవంశీ 5 ఇన్నింగ్స్‌ల్లో 182 స్ట్రైక్‌రేట్‌తో మొత్తం 261 పరుగులు చేశాడు. లీగ్ దశలో పాకిస్థాన్‌పై కూడా భారత్ విజయం సాధించింది. కానీ ఫైనల్లో అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ అండర్ 19 టీమ్ నిర్ణీ 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగుల భారీ స్కోర్ చేసింది. సమీర్ మిన్హాస్(113 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్స్‌లతో 172) భారీ శతకంతో రాణించాడు. అనంతరం భారత్ అండర్ 19 టీమ్ 26.2 ఓవర్లలో 156 పరుగులకు ఆలౌటైంది. అలీ రాజా(4/42) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ సయ్యమ్(2/38), అబ్దుల్ సుభమ్(2/29), హుజైఫా అషాన్(2/12) రెండు వికెట్లు పడగొట్టాడు.

# టీ20ల్లో వరల్డ్ రికార్డు సృష్టించిన ఇండోనేషియా బౌలర్

అంతర్జాతీయ టీ20 క్రికెట్ చరిత్రలో అపూర్వమైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఇండోనేషియాకు చెందిన ఫాస్ట్ బౌలర్ గెడె ప్రియాందన ఒకే ఓవర్‌లో ఐదు వికెట్లు పడగొట్టి సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. టీ20 ఫార్మాట్‌లో ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కాని ఈ అద్భుత ఫీట్‌ను సాధించిన తొలి బౌలర్‌గా చరిత్రకెక్కాడు. బాలి వేదికగా కంబోడియాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో మంగళవారం ఈ సంచలనం చోటుచేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇండోనేషియా, ధర్మ కేసుమా అజేయ శతకం (110) సాయంతో 167 పరుగులు చేసింది. అనంతరం 168 పరుగుల లక్ష్య ఛేదనలో కంబోడియా 15 ఓవర్లు ముగిసేసరికి 5 వికెట్లకు 106 పరుగులతో ఫర్వాలేదనిపించింది. కానీ, 16వ ఓవర్ బౌలింగ్‌కు వచ్చిన ప్రియాందన మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ప్రియాందన తన ఓవర్‌లోని తొలి మూడు బంతులకు 3 వికెట్లు తీసి హ్యాట్రిక్ నమోదు చేశాడు. నాలుగో బంతి డాట్ కాగా, చివరి రెండు బంతులకు మరో రెండు వికెట్లు పడగొట్టాడు.
చివరి రెండు బంతుల మధ్య ఒక వైడ్ ఉండడంతో ఈ ఓవర్లో ఒక అదనపు పరుగు మాత్రమే వచ్చింది. దీంతో కంబోడియా 107 పరుగులకే ఆలౌట్ కాగా, ఇండోనేషియా 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంతకుముందు టీ20ల్లో లసిత్ మలింగ, రషీద్ ఖాన్, జేసన్ హెూల్డర్ వంటి దిగ్గజాలు ఒకే ఓవర్‌లో నాలుగు వికెట్లు తీసిన సందర్భాలు ఉన్నప్పటికీ, ఐదు వికెట్లు తీయడం ఇదే తొలిసారి. ప్రియాందన అసాధారణ ప్రదర్శన ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది.

# విజువల్ వండర్‌గా 'వృషభ'..



మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ నటిస్తున్న ప్రతిష్టాత్మక మూవీ 'వృషభ'. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని ఈ నెల 25న గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తోంది. 'వృషభ' చిత్రాన్ని కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహి పరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. విమల్ లహోటి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న 'వృషభ' సినిమాను దర్శకుడు నందకిషోర్ మలయాళం, తెలుగులో రూపొందించారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో సమర్జీత్ లంకేష్ మాట్లాడుతూ "'వృషభ' బిగ్గెస్ట్ యాక్షన్ ఫిలిం. అలాగే లవ్, ఫాదర్, సన్ మధ్య ఎమోషన్ కూడా చాలా ఉంటుంది" అని అన్నారు.

# చీరలోనే అందం..

## హీరోయిన్ల డ్రెస్సింగ్ సెన్స్‌పై శివాజీ వ్యాఖ్యలు వైరల్!

'దండోరా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో శివాజీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీశాయి. ముఖ్యంగా హీరోయిన్ల వేషధారణ, డ్రెస్సింగ్ సెన్స్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఈ కార్యక్రమంలో మాట్లాడిన శివాజీ, ముందుగా యాంకర్ డ్రెస్సింగ్ సెన్స్‌ను ప్రశంసించిన అనంతరం, హీరోయిన్ల వేషధారణపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

హీరోయిన్ల అందం చీరలోనే, నిండుగా కప్పుకొనే బట్టల్లోనే ఉంటుందని శివాజీ వ్యాఖ్యానించారు. బహిరంగంగా అతిగా కనిపించే దుస్తులు వేసుకుంటే గౌరవం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. "అందం అంటే గౌరవంతో పాటు ఉండాలి. గ్లామర్ ఓ స్థాయి వరకు బాగుంటుంది. దాన్ని దాటి పోతే విమర్శలు తప్పవు" అంటూ చెప్పుకొచ్చారు. అలాగే స్త్రీ స్వేచ్ఛను ప్రస్తావిస్తూ, స్వేచ్ఛ అనేది అదృష్టమని, దాన్ని మనమే కోల్పోకూడదని అన్నారు.పాత తరం నటి సావిత్రి, సౌందర్య వంటి వారు గౌరవప్రదమైన వేషధారణతోనే చిరస్థాయిగా గుర్తుండిపోయారని, ఈ తరంలోనూ రష్మిక వంటి నటీమణులు తమదైన ఇంపాక్ట్ క్రియేట్ చేశారని శివాజీ వ్యాఖ్యానించారు. ప్రపంచ వేదికలపై కూడా సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన మహిళలకే గుర్తింపు లభించిందని ఆయన అన్నారు.

అయితే, శివాజీ ఉపయోగించిన కొన్ని పదాలపై నెటిజన్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అభిప్రాయం చెప్పడం సరికాదని కాదు కానీ, మాటల ఎంపిక మర్యాదగా ఉండాల్సిందని విమర్శిస్తున్నారు. మరోవైపు ఆయన మాటలకు మద్దతు తెలుపుతున్నవారూ ఉన్నారు.

ఇక శివాజీ, బిందు మాధవి, నవదీప్ ప్రధాన పాత్రల్లో నటించిన 'దండోరా' చిత్రం క్రిస్మస్ కానుకగా ఈ నెల 25న విడుదల



కానుంది. సామాజిక అసమానతలు, కుల వ్యవస్థ వంటి సున్నిత అంశాలను స్పృశిస్తూ తెరకెక్కిన ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. మురళీ కాంత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని 'కలర్ ఫోటో', 'బెదురులంక 2012' వంటి సినిమాలు నిర్మించిన లౌక్య ఎంటర్టైన్మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ నిర్మించారు.



# సిఐడి విచారణకు హాజరైన మంచు లక్ష్మి

నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారానికి సంబంధించి సినీ నటి మంచు లక్ష్మి మంగళవారం హైదరాబాద్‌లోని సీఐడీ విచారణకు హాజరయ్యారు. లక్డీకపూల్‌లోని సీఐడీ కార్యాలయానికి చేరుకున్న ఆమెను ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గానూ అందిన పారితోషికం మరియు కమిషన్ల లావాదేవీలపై అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. గతంలోనే ఇదే కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఆమెను విచారించగా, ఇప్పుడు సీఐడీ అధికారులు మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కాగా, ఇదే వ్యవహారంలో గతంలో టాలీవుడ్ ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్ వంటి వారు కూడా
విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. సెలబ్రిటీల ప్రచారం కారణంగా సామాన్యులు ఈ బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

# సొంత సినిమా కోసం చీరకట్టులో సమంత స్టంట్స్!



ప్రముఖ నటి సమంత తన తదుపరి చిత్రం 'మా ఇంటి బంగారం' కోసం సరికొత్త సాహసానికి సిద్ధమయ్యారు. తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రా లాలా మూవింగ్ పిక్చర్స్' పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రంలో, ఆమె యాక్షన్ సన్నివేశాల్లో స్వయంగా నటిస్తున్నారు. విశేషమేమిటంటే, డూప్ సహాయం లేకుండా, చీరకట్టులోనే ఆమె ఈ స్టంట్స్ చేస్తున్నారు. ఇది ఆమె కెరీర్‌లోనే అత్యంత శారీరక శ్రమతో కూడిన పాత్రలలో ఒకటిగా నిలవనుంది.'ది ఫ్యామిలీ మ్యాన్', 'సిటాడెల్' వంటి వెబ్ సిరీస్‌లతో యాక్షన్ హీరోయిన్‌గా నిరూపించుకున్న సమంత, ఇప్పుడు అంతకు మించిన పాత్రలో కనిపించనున్నారు. "ఈ చిత్రంలో సమంత తనను తాను మరింతగా నిరూపించుకోవాలని భావించారు. అందుకే చీరలో యాక్షన్ సన్నివేశాలు చేస్తున్నారు. ఇది ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుంది" అని చిత్ర బృందానికి చెందిన ఒకరు తెలిపారు. సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే చీరకట్టులో సమంత చేసే యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని భావిస్తున్నారు.చిత్ర నిర్మాతలలో ఒకరైన హిమాంక్ దువ్వూరు మాట్లాడుతూ, "భావోద్వేగాలు, విలువల పునాదిపై భారీ యాక్షన్ చిత్రంగా 'మా ఇంటి బంగారం'ను రూపొందిస్తున్నాం. సమంత సొంతంగా ఫైట్స్ చేయడం సినిమాకు మరింత ప్రామాణికతను తెచ్చిపెట్టింది. ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం" అని వివరించారు.ఈ సినిమాకు అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ లీ విటేకర్ స్టంట్స్ కంపోజ్ చేస్తుండగా, సంతోష్ నారాయణన్ సంగీతం, ఓం ప్రకాశ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు ఈ చిత్రానికి సమంతతో కలిసి నిర్మాణ భాగస్వాములుగా ఉన్నారు.ఇటీవల సమంత, రాజ్ నిడిమోరు వివాహ బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే.



# కెరీర్ చరమాంకంలో ఇస్మార్ట్ బ్యూటీ!

చిత్రంతో తెలుగు పరిశ్రమకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు ఇస్మార్ట్ శంకర్ సినిమాతో వెలుగులోకి వచ్చింది. పూరి మేకింగ్ లో అమ్మడు ప్రత్యకంగా హైలైట్ అయింది. నటిగా నభాకు ఓ ఐడెంటిటీ దక్కింది. కానీ ఏం లాభం ఆ సక్సస్ ని మాత్రం కొనసాగించ లేకపోయింది. ఆ తర్వాత నటించిన డిస్కోరాజా%– ,–% సోలో బ్రతుకే సో బెటర్%–, –%అల్లుడు అదుర్స్%–, –%మ్యాస్ట్రోలాంటి చిత్రాలు డిజాస్టర్లు అయ్యాయి. దీంతో నభా టాలీవుడ్ లో ఏకంగా మూడేళ్ల పాటు కనిపించడం మానేసింది. శక్తివంతమైన పాత్రలో: మళ్లీ 2024 లో డార్లింగ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా కూడా ఫ్లాప్ అయింది. ఇలా ఇన్నిఫ్లాప్ లు చూసిన బ్యూటీకి తెలుగులో మరో అవకాశం అంటే జరిగే పని కాదని అంతా డిసైడ్ అయ్యారు. కానీ అప్పుడే ఓ పాన్ ఇండియా సినిమాలో ఛాన్స్ అందుకుని సర్ ప్రైజ్ చేసింది. నిఖిల్ హీరోగా స్వయంభూ చిత్రం తెర కెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఓ హీరోయిన్ గా నభా నటేష్ ని దర్శకుడు భరత్ కృష్ణమాచారి ఛాన్స్ ఇచ్చాడు. ఇందులో అమ్మడు ఓ శక్తివంతమైన పాత్రలో నే కనిపించనుంది. హీరోకు ధీటుగా ఆ రోల్ ఉంటుందని ప్రచారం జరుగుతోంది.గుర్రపు స్వారీలు..యుద్ధ సన్నివేశాల్లో నభా నటేష్ కనిపించనుంది. ఆ సన్నివేశాల కోసం ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా తీసుకుంది. కెరీర్ చరమాంకంలో నభా నటేష్ కి వచ్చిన ఓ గొప్ప అవకాశంగానే ఈ చిత్రాన్ని చెప్పాలి. ఇలాంటి సినిమాల్లో భాగమవ్వాలని ఎంతో మంది నటీమణులు ఆశపడుతుంటారు. డ్రీమ్ రొల్స్ అన్నవి ఇలాంటి కథలకే ఆస్కారం ఉంటుంది. కాబట్టి యువరాణి పాత్రలన్నవి ఇలాంటి సినిమాలతోనే సాధ్యమవుతుంటాయి. అలాంటి పాత్రలో నభానటేష్ ఛాన్స్ అందుకోవడంతో అదృష్టవంతురాలేనే చెప్పాలి. ౦ండు భాషలకే పరిమితమైన నటి: అదెలా ఉన్నా? సినిమా సక్సస్ మాత్రమే నభా నటేష్ కెరీర్ డిసైడ్ చేసేది. ఇప్పటికే చాలా ఛాన్సులొచ్చాయి. కానీ ఇదే చివరి ఛాన్స్. అదీ ఏడాది గ్యాప్ తర్వాత రిలీజ్ అవుతున్న చిత్రమిది. ఈ సినిమా విజయం సాధిస్తే నభా నటిగా మళ్లీ బిజీ అవుతుంది. కొత్త అవకాశాలకు అవకాశం ఉంటుంది. ఇతర భాషలకు కూడా ప్రమోట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. పాన్ ఇండియాలో ఓ గుర్తింపు దక్కుతుంది. నభా నటేష్ కేవలం తెలుగు, కన్నడ చిత్రాలు తప్ప మరే భాషల్లోనూ పని చేయలేదు. స్వయంభూ సక్సెస్ తో అన్ని భాషల్లోనూ బిజీ అవ్వాలని ఆశీద్దాం.

# ఎఐతో పెళ్లి వీడియో

## అభిమానులను ఆట పట్టించిన జగపతిబాబు



టాలీవుడ్‌లో శోభన్ బాబు తర్వాత అంతటి ఫ్యామిలీ హీరో ఇమేజ్ సంపాదించుకున్న నటుడు జగపతి బాబు. వరుస సూపర్ హిట్ చిత్రాలతో మహిళా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఆయన, సెకండ్ ఇన్నింగ్స్‌లో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఊహించని స్థాయిలో సత్తా చాటుతున్నారు. అలాంటి సీనియర్ హీరో తాజాగా తన ఇంట్లో ఒక పెద్ద శుభకార్యం జరిగిందంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తన రెండో కూతురి పెళ్లి జరిగిపోయిందంటూ జగపతి బాబు షేర్ చేసిన వీడియో నెట్టింట వేగంగా వైరల్ అయింది. సాధారణంగా సెలబ్రిటీల ఇంట్లో పెళ్లి అంటే భారీ ఏర్పాట్లు, ఆర్భాటం ఉంటాయి. కానీ జగపతి బాబు మాత్రం చాలా సింపుల్‌గా మా రెండో అమ్మాయి పెళ్లయిపోయిందోచ్ అంటూ వీడియోను షేర్ చేయడంతో అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. నిజంగానే పెళ్లి జరిగిందా? లేక సరదాగా చేసిన పోస్టా? అన్న సందేహాలు నెటిజన్లలో మొదలయ్యాయి. ఈ సస్పెన్స్‌కు క్లారిటీ వచ్చింది. జగపతి బాబు షేర్ చేసిన వీడియో అసలు నిజమైన పెళ్లి వీడియో కాదు. అది పూర్తిగా ఏఐ టెక్నాలజీతో రూపొందించిన క్రియేటివ్ కంటెంట్ అని తేలింది. టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందిందో చూపించడమే కాకుండా, తన అభిమానులను సరదాగా ఆటపట్టించాలన్న ఉద్దేశంతోనే ఈ వీడియోను షేర్ చేసినట్లు తెలుస్తోంది. జగపతి బాబు ఇప్పటికే తన పెద్ద కూతురు పెళ్లిని చాలా నిరాడంబరంగా, విదేశీయుడితో జరిపించిన విషయం తెలిసిందే. అలాగే తన పిల్లల విషయంలో ఆయన ఎంతో స్వేచ్ఛనిచ్చే తండ్రిగా కూడా పేరుంది. గతంలో ఇచ్చిన పలు ఇంటర్వ్యూల్లో తన రెండో కుమార్తెకు పెళ్లి చేసుకోవాలన్న ఆసక్తి లేదని, అది పూర్తిగా ఆమె వ్యక్తిగత నిర్ణయమని ఆయన స్పష్టంగా చెప్పారు. 'నా పిల్లలు ఏం చేయాలనుకుంటారో అది వారి ఇష్టం. పెళ్లి అనేది వారి ఛాయిస్. నేను ఎప్పుడూ ఒత్తిడి చేయను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో ప్రశంసలు అందుకున్నాయి.మొత్తానికి పెళ్లి కబురు అనుకుని సంబరపడ్డ అభిమానులకు ఇది ఒక స్వీట్ షాక్‌గా మారింది.

Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com